
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 255 విశాఖపట్నం, 26 జూలై 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## ఈస్ట్ ఇండియా కంపెనీ పేరులో కూడా 'ఇండియా' ఉంది

### విపక్ష కూటమి పేరు 'ఇండియా' అనడంపై మోదీ వ్యాఖ్య



విపక్ష కూటమి కొత్త పేరు ఇండియాపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియాను ఆయన ఈస్ట్ ఇండియాతో కంపెనీతో పోల్చారు. తీవ్రవాద సంస్థలు ఇండియన్ ముజాహిద్దీన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాలోనూ ఇండియా ఉందనే విషయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ప్రదాని మోదీ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ఓడిపోయి, అలసిపోయి, నిరాశలో కూరుకుపోయిన విపక్షం కేవలం తనను వ్యతిరేకించడమే ఏకైక అజెండాగా వ్యవహరిస్తోందని ప్రధాని అన్నారు. ఇండియా అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. మణిపూర్ హింసపై పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడుకుతున్నాయి. నినాదాలతో నాలుగు రోజులుగా లోక్‌సభ, రాజ్యసభ దద్దరిల్లుతున్నాయి. అన్ని వ్యవహారాలు పక్కన పెట్టి తక్షణమే మణిపూర్ హింసపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. చర్చకు సిద్ధమని ప్రభుత్వం చెప్తున్నా పార్లమెంట్‌లో చర్చ ప్రారంభం కావడం లేదు. లోక్‌సభలో తొలుత ప్రశ్నోత్తరాలు చేపట్టేందుకే స్పీకర్ మొగ్గు చూపుతున్నారు. విపక్షాలు దాన్ని అడ్డుకోవడంతో సభలో గందరగోళం చోటుచేసుకుంటోంది. ఈ ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టేందుకు స్పీకర్ సిద్ధమయ్యారు. కాని మణిపూర్‌పై చర్చకు పట్టుబట్టి విపక్షాలు నినాదాలు చేయడంతో సభలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా

(మిగతా 2లో)

## సీఎం జగన్ జోక్యం చేసుకున్నా మారని సీన్ ..!

### 'పిల్లి, వేణు మధ్యలో తోట'.. అసలేం జరుగుతోంది



కోనసీమ జిల్లా రామచంద్రాపురం రాజకీయం గత కొద్దిరోజులుగా ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎన్నికల వేళ సొంత పార్టీలో అగ్గిరాజుకోవడంతో వైసీపీ రాజకీయం రచ్చ రచ్చగా మారింది. ఒకనాటి గురుశిష్యులు ఇప్పుడు బద్ధ శత్రువులుగా మారారు. నువ్వా? నేనా? అంటూ సవాళ్ళు, సమావేశాలతో బలప్రదర్శనకు దిగారు. ఇదే ఇప్పుడు అధిష్టానానికి తలనొప్పిగా మారింది. వాస్తవానికి.. రామచంద్రాపురం నుంచి చెల్లుబోయిన వేణు ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రిగా కొనసాగుతున్నారు. అయితే.. వేణు సొంత నియోజకవర్గం కాకపోవడంతో ఈసారి సీటు నాదేనంటూ పిల్లి సుభాష్ తెగేసి చెప్పారు. ఇస్తే తనకు లేదంటే కుమారుడికి తప్ప మరొకరికి సీటు దక్కేదే లేదంటూ పిల్లి సుభాష్ స్పష్టం చేయడంతో ప్రకంపనలు రేగాయి. ఇక.. పిల్లి సుభాష్, మంత్రి చెల్లుబోయిన సీటు ఫైట్ తారాస్థాయి చేరి.. సీఎం జగన్ దాకా వెళ్లింది. పిల్లి సుభాష్‌ను సీఎం పిలిచి మాట్లాడినా తీరు మారలేదు. ఆ తర్వాత కూడా ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలుతూనే ఉన్నాయి. అంతటితో ఆగలేదు.. విషయం కేసుల వరకూ వెళ్ళింది. తన కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని పిల్లి ఆగ్రహించారు.

అయితే.. రామచంద్రాపురం నియోజకవర్గం బాగా బలపడటమే ఆరోపణలకు

(మిగతా 2లో)

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష హెచ్చరిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మునుపెన్నడూ లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు పగటిపూట రోకండ్లు పగిలే ఎండ.. మరోవైపు విపరీతమైన ఈదురు గాలులు, అకాల వర్షాలు ప్రజల్ని అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా ఇరు రాష్ట్రాలకు వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేసింది.

వాతావరణంలో తీవ్ర మార్పులు ఉంటాయని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. రాబోయే ఐదురోజుల్లో ఓ మోస్తరు వర్షాలు ఉంటాయని తెలిపింది. అంతేకాదు.. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో కొన్ని చోట్ల కుండపోత వానలు కురుస్తాయని తెలిపింది.

మరోవైపు పగటి పూట ఉష్ణోగ్రతల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ పెరుగుదల ఉండొచ్చని అంచనా వేస్తోంది. మొత్తంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు

(మిగతా 2లో)

## 28న నగరానికి పురంధేశ్వరి రాక

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. విష్ణుకుమార్ రాజు పత్రికా విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ ఈనెల 27 వ తేదీన రావలసిన బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారు ఈనెల 28 వ తేదీన ఉదయం ఢిల్లీ నుండి విమానంలో విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడి నుండి భారీ ర్యాలీ తో బయలుదేరి NAD జంక్షన్ - మర్రిపాలెం - కంచరపాలెం మెట్టు - 80 ఫీట్ రోడ్డు - మహారాణి పార్లర్ - అక్కయ్యపాలెం హైవే - మద్దిలపాలెం - ఇసుకతోట - ఎంవీపీ డబల్ రోడ్ మీదుగా బీజేపీ జిల్లా కార్యాలయానికి చేరుకొని, ఉదయం 11 :00 గంటలకు పార్టీ కార్యాలయంలో

(మిగతా 2లో)

## వీడిన ఐఐటీ స్టూడెంట్ మిస్సింగ్ మిస్టరీ

### విశాఖ బీచ్‌లో శవమై తేలిన విద్యార్థి



ఐఐటీ స్టూడెంట్ మిస్సింగ్ మిస్టరీ విషాదంగా మారింది. కొడుకు ఆచూకీ కోసం కంట్లో దీపాలు పెట్టుకుని తిరుగుతున్న తల్లితండ్రులకు తీరని విషాదాన్ని మిగిల్చేలా విశాఖ బీచ్ లో మునిగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. కోటి ఆశల సౌధం అయిన కొడుకు కళ్లముందు అచేతనంగా పడి ఉండటాన్ని తల్లితండ్రులు జీర్ణించుకోలేక పోయారు. కొండంత ఎత్తైన తమ కలల సౌధం కళ్లముందు కనుమరుగౌతుండడాన్ని తట్టుకోలేక తల్లడిల్లి పోతున్నారు. మరికాసేపట్లో దొరుకుతాడని ఎదురు చూస్తున్న కొడుకు అరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీచ్ లో నిర్జీవంగా పడి ఉన్నారన్న వార్త ఆ తల్లి తండ్రులను కుదిపేసింది. పర్స్ , చెప్పులు అన్నీ గట్టున పెట్టి బలవన్మరణానికి పాల్పడ్డ కార్తీక్ నాయక్ (21) మృత దేహాన్ని కేజీహెచ్ కు తరలించారు.

**17 వ తేదీ మిస్సింగ్, 19 నుంచీ వెతుకులాట**

ఐఐటీ హెచ్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ లో చేరిన కార్తీక్ ఎనిమిది రోజుల క్రితం కళాశాల క్యాంపస్ నుంచి అదృశ్యమయ్యాడు. సంగారెడ్డి రూరల్ కంది పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రాజేష్ నాయక్ టీవీ9 తో తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని వాటర్ ట్యాంక్ తండాకు చెందిన సాధారణ

(మిగతా 2లో)

## సాలూరు నియోజకవర్గ సమస్యలపై పార్వతీపురంలో అమర్నాథ్ సమీక్ష



**పార్వతీపురం:** అధిక ప్రాధాన్యత క్రమంలో ఉన్న సమస్యల పరిష్కారం పట్ల అధికారులు శ్రద్ధ వహించాలని జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. సాలూరు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రాష్ట్ర గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో సమీక్షలు చేసి సమస్యలు తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు చూపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. మూడు నెలలలోపు రాష్ట్రం లోని అనేక సమస్యలు పరిష్కారం కావాలని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్య మంత్రి స్థాయి, ప్రభుత్వ స్థాయిలో ఉన్న అంశాలు నియోజకవర్గ స్థాయి సమావేశంలో ప్రస్తుతానికి ప్రస్తావనకు రావడం వలన ఉన్నత స్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మన్యం జిల్లాకు జాతీయ స్థాయిలో అవార్డులు లభించడం పట్ల మంత్రి అమర్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా అధికారులకు సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. జిల్లా అధికారులు చక్కగా పని చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి అదే స్థాయిలో కృషి చేయాలని ఆయన కోరారు. సాలూరులో 1.5 ఎకరాల స్థలంలో ట్రక్ బే ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికనుతనకు అందజేయాలని మంత్రి అమర్నాథ్ కోరారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర మాట్లాడుతూ సమస్యలు త్వరగా పరిష్కారం చేయుటకు అధికారులు కృషి చేయాలన్నారు. ఉన్నత అధికారులకు పంపిన సమస్యల స్థితిగతులు పరిశీలించి సమాచారం అందించాలని సూచించారు. అత్యంత ప్రాధాన్యత పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని ఆయన అన్నారు. పెద్దగెడ్డ రిజర్వాయరు పునరావాస పనులు ఇంకా పూర్తి కాక పోవడాన్ని ఉదహరించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజాప్రతి నిధులను సంప్రదించడం వలన సానుకూలంగా, వేగంగా పనులు జరుగుతాయని ఆయన చెప్పారు. 24 అంగన్వాడీ భవనాలు చిన్న పనులు పూర్తి చేయక అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సాలూరు - మక్కువ రహదారి రూ.55 కోట్లతో మంజూరు అయిందని, వాటి పనులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పనులు త్వరగా చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పెద్దగెడ్డ రిజర్వాయరు పునరావాస పనులు, చెరుకుపల్లి గెడ్డ పనులు, అక్వాడెక్ట్ పనులు ప్రాధాన్యతలో చేపట్టాలని ఆయన అన్నారు. సురాపాడుపై ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. పాఠశాలల్లో ప్రహారీ గోడలు, గేట్లు, సి.సి కెమెరాలు,

(మిగతా 2లో)

## రాబిస్ లక్షణాలతో ఇద్దరు మృతి

### కుక్కల స్వైరవిహారంతో భయాందోళనలో స్థానికులు.. కన్నెత్తి చూడని అధికారులు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఇంటి నుంచి బయటికి అడుగు పెట్టాలంటే వీధి కుక్కలకు భయపడే రోజులు వచ్చాయి. ఎక్కడ కుక్కలు వెంటపడి పిక్కలు పికుతాయాని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మొన్నటి వరకు ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో ఎండవేడికి ఒక్క పూతలతో పలు ఇబ్బందులు పడడం అందరికీ తెలిసిందే. అదే ఎండవేడికి కుక్కలు కూడా పిచ్చికుక్కల్లా మారి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో స్వైరవిహారం చేసి విచక్షణారహితంగా కరవటం వంటి కేసులు పలు ప్రాంతాలలో నమోదయ్యాయి. సకాలంలో వైద్యం అందించి వ్యాక్సిన్ లు వేయించి పలు జాగ్రత్తలు తీసుకున్న కొందరికి మాత్రం వ్యాక్సిన్లు వికటించి కొందరు, నిర్లక్ష్యానికి మరికొందరు కుక్క కాటుకి గురై ర్యాబిస్ లక్షణాలు సోకి మృత్యువాత పడుతున్నారు.ఇటువంటి సంఘటన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో రెండు సంఘటన చోటుచేసుకున్నాయి. కుక్క కాటుకు గురై ఆరు నెలలు నిర్లక్ష్యం చేయడం తో ర్యాబిస్ బారినపడి ఒక యువకుడు మృతి చెందగా, 3నెలలు క్రితం కుక్క కాటుకు గురై యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ తీసుకున్నా మరో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందడం స్థానికంగా అందరిని కలవరానికి గురిచేస్తుంది. కుక్కు కాటు నిర్లక్ష్యానికి గొల్లప్రోలుకు చెందిన 18 ఏళ్ల ఓంసాయి అనే యువకుడు బలి కాగా, యు కొత్తపల్లి మండలం అమినా బాద్‌కు చెందిన 52 ఏళ్ల బాణయ్య అనే వ్యక్తిని మూడు నెలలు క్రితం కుక్క కరచిన వెంటనే యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ వేయించుకున్నా మృతి చెందడం స్థానికుల్లో గుబులు రేపుతోంది.. ఒకే కుక్క ఒకే రోజున 14 మందిని కరవగా బాణయ్య మృతి తో కొత్తపల్లి పిహెచ్సి వైద్యాధికారులు అప్రమత్తమై మిగిలిన 14 మంది బాధితులకు వైద్య పరీక్షలు చేసి అబ్జర్వేషన్‌లో ఉంచారు.

గొల్లప్రోలు ఈ.బి.సి కాలనీకి చెందిన తేలు ఓంసాయి అనే యువకుడిని 6 నెలలు క్రితం ఒక వీధిలో కుక్క కరిచింది.. చిన్న గాయమే కదా అని లైట్ గా తీసుకున్న సాయి లోకల్‌గా టి.టి ఇంజక్షన్ చేయించుకుని యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ చేయించుకోకుండా నిర్లక్ష్యంగా

(మిగతా 2లో)

## ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బందులు తొలగించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో పలు ప్రాంతాలలోని ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బందులను తొలగించాలని జీవిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ అధికారులకు సూచించారు. మంగళవారం అయిన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సిరిపురం దత్తయిలాండ్, తెలుగు తల్లి సబ్వే, మద్దిలపాలెం కూడలి తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ డిసిపి జి శ్రీనివాస్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిరిపురం దత్తయిలాండ్ వద్ద సాయంత్రం, వారాంతపు సెలవు రోజులలో ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బందిగా ఉన్నందున ద్రోణంరాజు సర్కిల్ ను ట్రాఫిక్ అనుగుణంగా కుదించాలని, సంపత్ వినాయక రోడ్డులో ట్రాఫిక్ వివరాలు తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. తెలుగు తల్లి సబ్వేలో కూడా ట్రాఫిక్ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, మద్దిలపాలెం కూడలి వద్ద ట్రాఫిక్ అనుగుణంగా ఐలాండ్ ను కుదించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్డు లోని ఎక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలించి పనులు తుది దశకు చేరుకున్నందున మిగిలిన పనులు త్వరతిగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పర్యవేక్షక ఇంజనీరు వేణుగోపాలను ఆదేశించారు.

ఈ పర్యటనలో జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారి సునీత, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, సత్యనారాయణ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, ట్రాఫిక్ ఏసిపి జాన్ మనోహర్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు షణ్ముఖరావు, ప్రసాదరావు, జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పులికాట్ ముఖద్వారం పూడిక తీత ప్రక్రియ వేగవంతం చేయండి



పులికాట్ సరస్సు ఆధారంగా చేపల వేట సాగించే ఆ ప్రాంత మత్స్యకారులు పులికాట్ ముఖద్వారం ఇసుక మేటలు వేసి పూడిపోవడంతో ఎండా కాలం సరస్సులో నీటి మట్టం తగ్గి చేపల వేట లేక జీవనోపాధి కోల్పోతున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పులికాట్ ముఖద్వారం పూడిక తీతకు సహకరించాలని పార్లమెంట్లో పలు సందర్భాలలో ఈ అంశంపై గళమెత్తిన విషయం అందరికి విదితమే. అలాగే ఢిల్లీలో ఈ విషయమై పలుమార్లు కేంద్ర మంత్రులను కలిశారు. తత్ఫలితంగా కేంద్రం ప్రభుత్వం ప్రతిపాదించిన విధంగా ప్రతిపాదిత అంచనా మొత్తం

128.80 కోట్ల మొత్తంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, భారత ప్రభుత్వం సరి సమాన మొత్తం వెచ్చించనున్నాయి. ఇందుకు సంబందించిన సమగ్ర నివేదికలు కూడా ఇరు ప్రభుత్వాలచే ఆమోదింపబడ్డాయి.

ఈ అంశంపై అలుపెరగని పోరాటం చేస్తున్న తిరుపతి ఎంపీ గురుమూర్తి నేడు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ భూషణ్ కుమార్ తో భేటీ అయ్యారు, గతంలో ఈ అంశం మత్స్య మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండగా వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసారని తెలియజేశారు. త్వరలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ మరియు వారి బృందం మరో మారు అధ్యయనం చేసేందుకు త్వరలో రానున్నారని ఆయన తెలియజేసారు.

ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి త్వరితగతిన అనుమతులు పొందేందుకు సహకరించి రాయదొరువు వద్ద సముద్ర ముఖద్వారం పూడిక తీయడం ద్వారా పులికాట్ సరస్సులోకి నీటి ప్రవాహాన్ని మెరుగుపరచి పులికాట్ సరస్సు పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచి తరతరాలుగా పులికాట్ సరస్సుపై నివసించే పేద మత్స్యకారుల జీవనోపాధిని మెరుగు పరిచేందుకు సహకరించాలని అభ్యర్థించారు.

## ఒక్కో ఓటర్‌కు కిలో మటన్ పంచినప్పటికీ ఓడిపోయా: నితిన్ గడ్కరీ

గతంలో తాను ఓ ఎన్నికల్లో మటన్ పంచినప్పటికీ ఓడిపోయానని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాగపూర్ లో మహారాష్ట్ర స్టేట్ టీచర్స్ కౌన్సిల్ (ఎంఎస్‌టీసీ) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓటర్లు చాలా తెలివైనవారని, ఎవరికి ఓటు వేయాలో వారికి కచ్చితంగా తెలుసునని అన్నారు. రాజకీయ నాయకులు ప్రజల నమ్మకాన్ని, ప్రేమను సంపాదిస్తే చాలన్నారు. అప్పుడు డబ్బులు పంచడం, తాయిలాలు ఇవ్వడం, బ్యానర్లు, పోస్టర్లు వేయడం కోసం ఖర్చు చేసే అవసరం ఉండదన్నారు. ఇదే సందర్భంలో తాను ఎదుర్కొన్న అనుభవాన్ని వెల్లడించారు. గతంలో తాను ఒక్కో ఓటరుకు ఒక కిలో మటన్ పంపిణీ చేసిన తర్వాత కూడా ఎన్నికల్లో ఓడిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఓటర్లు చాలా తెలివైనవారని, ప్రతి అభ్యర్థి నుండి వారు ఎన్నికల సమయంలో వచ్చే డబ్బులు, ఇతరాలను స్వీకరిస్తారని, కానీ చివరకు తమకు సరైన లేదా నచ్చిన అభ్యర్థికే ఓటు వేస్తారని అన్నారు.

## స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కార్మికులపై నిర్లక్ష్యం తగదు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం నిర్లక్ష్యం వలనే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. స్టీల్ప్లాంట్ లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాన్-ఎగ్జిక్యూటీవ్ విభుల్లో చేరిన వారు కార్మికులుగా మిగిలిపోతున్నారని, గతంలో ఇంటర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప దోన్నతుల పాలసీని యాజమాన్యం తుంగలోకి తొక్కుతుందన్నారు. 2008-09 బ్యాచ్ ఉద్యోగులు ఎస్ 6కు వచ్చారని, అయితే వీరికి తక్షణమే క్లస్టర్ టెస్టు నిర్వహించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పదోన్నతులు పొందేందుకు అర్హులుగా ఉన్నప్పటికి యాజమన్యాం పట్టించుకోలేదన్నారు. తక్ష ణమే వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశా రు. కార్మిక వర్గం సంక్షేమంపై యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించటంతో కార్మికులు ఆర్థిక ప్రయోజనాలు నష్టపోతున్నారన్నారు. సంస్థ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులకు అన్ని విధాల నష్టం జరుగుతుందన్నారు. వేతన సవరణ చేయకపోవడం, ఇన్సెంటీవ్ రాకపోవటం, విభాగంలో పలు ఇబ్బందులు ఉన్నాయని, వీటిని పరిష్కరించాలని యాజమన్యాంకు విన్నవించిన ఫలితం లేకుండ పోతుందని, కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, గొందేశి ప్రభాకర్రెడ్డి, ఎస్ఏ.నాయుడు, నాయక్, సుదర్శన్రావు, రాథోడ్, కొమ్ము ప్రసాద్, పల్లం గోపి, ఎస్.నర్సింగరావు, లోకేష్, మధు, సింహాచలం, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్రధనస్సు క్రింద వాక్సినేషన్ కార్యక్రమం

**విజయనగరం:** మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 0 నుండి 5 సం. ల వయసు పిల్లలకు, గర్భిణీ లకు వాక్సినేషన్ కార్యక్రమం చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రతి నెలలో 6 రోజులు చొప్పున నిర్వహించడం జరుగుతుందని, ఇంతవరకు వాక్సిన్ వేసుకోని వారిని యుద్ధ ప్రాతిపదికన గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మిషన్ ఇంద్రధనుషు, క్లైమేట్ చేంజ్ పై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో అన్ని శాఖలు సమన్వయంగా పని చేసి ఏ ఒక్కరూ మిగిలిపోకుండా శత శాతం వాక్సినేషన్ పూర్తి చేయాలన్నారు. క్లైమేట్ చేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్ పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు వాటి రెగ్యులర్ పనులతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకంగా ప్రణాళికను తయారు చేసి జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి పంపించాలని తెలిపారు. ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలు:: వైద్య శాఖలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులకు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుండి ప్రసంసా పత్రాలను, నగదు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా సమావేశం అనంతరం అందజేశారు. ఈ సమావేశంలో డీఎం హెచ్ ఓ డా.భాస్కర రావు, డి.ఐ.ఓ అచ్యుతవెల్లి, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు నాయుడు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బుధవారం 26-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

తిథి : శు. అష్టమి ఉ. 10.09
నక్షత్రం : స్వాతి రా. 09.01
వర్జ్యం : రా. 02.42 ల 04.12

## రైతులకు అందుబాటులో నానో డీఏపీ

**న్యూఢిల్లీ:** నానో డీఏపీని మార్కెట్లోకి ప్రవేశపెట్టి రైతులకు అందుబాటులో ఉంచినట్లు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖూబా వెల్లడించారు. రాజ్యసభలో శ్రీ విజయసాయి రెడ్డి ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా బదులిస్తూ ఈ విషయం తెలిపారు. ఇఫ్కో సమాచారం ప్రకారం నానో డీఏపీ ద్రవరూపంలో ఉండగా, సాంప్రదాయ డీఏపీ కణికల రూపంలో ఉంటుందని తెలిపారు.నానో డీఏపీ విత్తనాలు, వేర్లు, ఆకులకు అందేలా వినియోగించగా, సాంప్రదాయ డీఏపీ మట్టిలో మాత్రమే వినియోగిస్తారని తెలిపారు. వినియోగ సామర్థ్యం 20%-30%గా ఉన్న సాంప్రదాయ డీఏపీతో పోలిస్తే నానో డీఏపీ వినియోగ సామర్థ్యం 80-90 ఉంటుందని అన్నారు. సాంప్రదాయ డీఏపీకి రాయితీ అందిస్తుండగా, నానో డీఏపీకి మాత్రం సబ్సిడీ లేదని తెలిపారు.

నానో డీఏపీ వినియోగంతో సాంప్రదాయ డీఏపీ వినియోగాన్ని తగ్గించవచ్చని, పంట ఉత్పాదకతను పెంచవచ్చని అలాగే ప్రభుత్వంపై సబ్సిడీ భారాన్ని కూడా తగ్గించవచ్చని మంత్రి తెలిపారు. తక్కువ పరిమాణంలో ఉండటం కారణంగా దీనినినిల్వచేయడం, తీసుకెళ్లడం సులభతరమని తద్వారా నిల్వ, గిడ్డంగులు రవాణా ఖర్చు ఆదా అవుతుందని అన్నారు. నానో డీఏపీ వినియోగంతో నేల, గాలి, నీరు పరంగా అనేక ప్రయోజనాలు ఉంటాయని అన్నారు.సాంప్రదాయ డీఏపీ 50 కేజీల బస్తా ఖరీదు రూ.1350 తో పోల్చుకుంటే 50 ఎంఎల్ ఇఫ్కో నానో డీఏపీ బాటిల్ ధర కేవలం రూ.650 మాత్రమేనని మంత్రి తెలిపారు.

## గిరిజనుల అభ్యున్నతే మా ప్రభుత్వ ధ్యేయం

న్యూఢిల్లీ, జూలై 25:గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వైఎస్సార్సీపీ సభ్యులు రాజ్యసభలో శ్రీ వి.విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఆర్డర్ అయిదవ రాజ్యాంగ సవరణ బిల్లుపై మంగళవారం సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడైనా గిరిజనులకు మేలు చేకూర్చే ఎలాంటి చర్యలనైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుంది, అందుకు సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అంతకుముందు సభలో టీడీపీ సభ్యుడు చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత గిరిజనుల అభ్యున్నతి కోసం చేపట్టిన పలు చర్యలను వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లోకు మంజూరు చేసిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని గిరిజన నివాసిత ప్రాంతంలోనే నెలకొల్పేందుకు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారని అన్నారు. ఇందుకోసం ఆయన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీని ఒప్పించారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన వందలాది ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. గిరిజన యూనివర్శిటీ భవనాలు, క్యాంపస్ నిర్మాణం ప్రారంభమైందని శ్రీ విజయసాయి రెడ్డి చెప్పారు. అలాగే అనాదిగా వైద్య, ఆరోగ్య సౌకర్యాలకు నోచుకోని గిరిజనుల కోసం ఏజెన్సీ ప్రాంతమైన పాడేరులో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో కూడిన వైద్య కళాశాల నిర్మాణానికి పూనుకున్నారు. పోడు వ్యవసాయమే గిరిజనుల జీవనాధారం అయినందున అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద పోడు సాగు చేసే భూములకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ రాజశేఖర రెడ్డి శ్రీకారం చుట్టారు. 1 లక్షా 30 వేల ఎకరాల్లో 55 వేల మంది గిరిజనులకు పట్టాల పంపిణీ జరిగిందని శ్రీ విజయసాయి రెడ్డి ఉద్ఘాటించారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ గిరిజను సంక్షేమాన్ని గాలికి వదిలేసింది. ముఖ్యమంత్రిగా శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక పోడు సాగు చేసే గిరిజనులకు తిరిగి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**ఎస్టీ జాబితాలోకి వాల్మీకి, బోయ కులాలను చేర్చాలి...**

మైదాన ప్రాంతంలో ఆర్థికంగా, సామాజికంగా బాగా వెనుకబడిన వాల్మీకి, బోయ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఈ ఏడాది మార్చిలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది. దీనిపై కేంద్రం తుది నిర్ణయం తీసుకోవలసి ఉందని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి కింద ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. దాని ప్రకారం ఎస్టీ జాబితాలోని కులాలకు 7 శాతం రిజర్వేషన్ కల్పించారు. కొత్తగా ఏదైనా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన జానాభా ప్రాతిపదికపై రిజర్వేషన్ పరిమితిని పెంచాల్సి ఉంటుంది. కాబట్టి అప్పటికే ఎస్టీ జాబితాలో ఉన్న కులాలకు ఎలాంటి అన్యాయం జరగదని ఆయన అన్నారు.

మహిళలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. లోక్ సభ నుంచి మొదలు పెట్టి స్థానిక సంస్థల వరకు మహిళలకు 50 శాతం స్థానాలను రిజర్వ్ చేయడం వలన గిరిజనులకు తమకు కేటాయించిన 7 శాతం రిజర్వేషన్ కాకుండా అదనంగా చట్ట సభల్లో ప్రాతినిధ్య వహించే అవకాశం దక్కుతుందని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఈస్ట్ ఇండియా కంపెనీ పేరులో కూడా 'ఇండియా' ఉంది

వేశారు.

లోక్‌సభతో పోల్చితే రాజ్యసభ ఒకింత ప్రశాంతంగా ఉన్నా అక్కడ కూడా చర్చకు సంబంధించి నియమాల విషయంలో గందరగోళం చోటుచేసుకుంది. రాజ్యసభ నిబంధన 267 కింద చర్చను తొలుత చేపట్టాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అయితే ముందుగానే స్వల్పకాలిక చర్చకు తాను అనుమతించానని సభాధ్యక్షుడు జగదీప్ ధన్కడ్ స్పష్టం చేయడంతో విపక్షాలు నినాదాలు చేశాయి. ఈ క్రమంలో సభాధ్యక్షుడు మధ్యాహ్నం 12 గంటల వరకు సభ వాయిదా వేశారు.

### సీఎం జగన్ జోక్యం చేసుకున్నా మారని సీన్ ..!

కారణమన్నారు మంత్రి చెల్లుబోయిన. ఎంపీ మిథున్‌రెడ్డి, తోట త్రిమూర్తులు సమక్షంలోనే 2024లో తానే పోటీ చేయనున్నట్లు సీఎం జగన్ చెప్పినట్లు గుర్తు చేశారాయన. ఇదిలావుంటే.. రామచంద్రపురం వైసీపీలో ఆధిపత్య పోరుపై టీవీ9 వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు ఆ పార్టీ సీనియర్ నేత తోట త్రిమూర్తులు. 2024, 2029, 2034లో రామచంద్రపురం టికెట్ వేణుకే అని సీఎం జగన్ తన సమక్షంలో చెప్పినట్టు ఆయన వెల్లడించడం కరెక్ట్ కాదన్నారు.

మొత్తంగా.. కోనసీమ జిల్లా రామచంద్రపురం రాజకీయం వైసీపీలో రచ్చగా మారింది. అయితే.. పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న వైసీపీ అధిష్టానం.. ఏ ఒక్క నేతను వదులుకోకుండా సెట్ చేయాలని చూస్తున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి మరి..

### తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష హెచ్చరిక

అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేస్తోంది. గాలి విచ్ఛిన్నం, ద్రోణుల ప్రభావంతో వాతావరణంలో ఈ తరహా మార్పులు సంభవిస్తుయని పేర్కొంది వాతావరణ కేంద్రం.

మంగళవారం మధ్యాహ్నం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు వర్షం మరియు ఉరుములు, మెరుపులతో గాలివాన వలన వరదలు సంభవిస్తాయి.

### రాబిస్ లక్షణాలతో ఇద్దరు మృతి

ఊరుకున్నాడు. .. ఇటీవల మూడురోజులు క్రితం తీవ్రమైన జ్వరం రావడం తో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యపరీక్షలు చేయించగా పరిస్థితి విషమించడం తో ఏమి జరిగింది అని వైద్యులు సాయి తల్లిదండ్రులు ను ని అడిగితే సాధారణ జ్వరం అనే చెప్పారుకానీ డాక్టర్స్ సాయిని అడిగితే మైండ్ బ్లాంక్ అయ్యింది.. ఆరు నెలలు క్రితం వీధిలో కుక్క కరిచిందని చెప్పాడు అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు సాయి నిర్లక్ష్యం తన ప్రాణాలమీదకు వస్తుందని తమ తెలియదని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.. కుక్క కరిచిన వెంటనే ఇంట్లో చెప్పినా యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ చేయించే వాళ్లమని , కుమారుడి దక్కించుకునేవాళ్ళమని సాయి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.మరో ప్రక్క యు.కొత్తపల్లి మండలం అమినా బాద్ లో గత ఏప్రిల్ 11తేదిన గ్రామానికి చెందిన గంటా బానయ్య (52) కుక్క కాటుకు గురయ్యాడు. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు సంబంధించి క్రమం తప్పకుండా యాంటీ ర్యాబిస్ టీకాలు వేయించుకున్నాడు. అయితే ఇటీవల అనారోగ్యం పాలై చిత్రమైన చేష్టలు చేయడంతో బంధువులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ బానయ్య మృతి చెందినట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం తెలిపారు. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి మౌనిక అదే రోజు కుక్కకాటు గురైన 14 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిని అబ్జర్వేషన్ ఉంచుతున్నట్లు తెలిపారు. దీంతో వీరి కుటుంబ సభ్యులలో ఆందోళన మొదలైంది ఈ రెండు ఘటనలతో స్థానికుల్లో కలవరం మొదలయ్యింది.. వీధుల్లో కుక్కలు చిన్న పెద్ద తేడా లేకుండా వెంబడించి దాడి చేస్తున్నాయని, వెంటనే అధికారులు స్పందించి కుక్కలను నిర్మూలించలని కోరుతున్నారు..

కాగా, కుక్క కాటుకు గురైన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చి యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్ 4 డోసులు కోర్సును తప్పకుండా వేయించుకోవాలని నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయని వైద్యులు చెబుతున్నారు.. కరచిన కుక్కలో ఏమైనా మార్పులు గమనిస్తే మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అత్యవసర వైద్యం చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

### సాలూరు నియోజకవర్గ సమస్యలపై పార్వతీపురంలో అమర్నాథ్ సమీక్ష

సెక్యూరిటీ గార్డులు ఉండాలని, ఈ మేరకు జి.ఓ 40 జారీ చేశామని ఆయన అన్నారు. వీటిపై దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల్లో అనుకోని సంఘటనలు జరిగాయని ఆయన తెలిపారు. సాలూరు ఆసుపత్రి భవనాలు నవంబరు నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు సైతం పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పాచిపెంటతో పాటు అవసరం ఉన్న ఆసుపత్రులను సామాజిక ఆసుపత్రులు అప్ గ్రేడ్ చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా గిరిజన ప్రాంతంలో చేపట్టిన టిడ్కో గృహాలు అని, వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. జిజిఎంపిలో డికెటి పట్టల కోసం ఆర్జీలు అందాయని, వాటికి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ చేపడుతున్న రహదారి పనులు అన్ని జిల్లాల్లో ప్రారంభం అయ్యాయన్నారు. అంగన్వాడీ భవనాలు మరమ్మతుల నివేదిక సమర్పిస్తే వాటిని జిల్లా పరిషత్ నుండి మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. పెదభద్ర మరియు ఇతర గ్రామాలకు వెళ్ళే నీటి పథకం నుండి 10 గ్రామాలకు నీటిని సరఫరా చేయుటకు జల జీవన్ మిషన్ లో ప్రతిపాదించాలని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ శాఖల వారీగా వచ్చే ప్రతిపాదనలు, వాటిపై చర్యలు స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. ప్రాధాన్యతా భవనాలు పూర్తి చేయాలని ఆయన సూచించారు. పాత అంచనాలు పరిశీలించి పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ భవనాలు స్థితిగతుల నివేదిక సమర్పించాలని, వాటికి అవసరమగు నిధులు అంచనా వేయాలని ఆయన పేర్కొన్నారు. దలైవలస వద్ద పెద్దగెడ్డ పై డైవర్షన్ లో ముంపుకు గురి అవుతున్న భూములకు, ప్రత్యామ్నాయ భూమి ఇచుటకు భూములను గుర్తించాలని ఆర్.డి.ఓ ను ఆదేశించారు. ప్రహారీ గోడలు, గేట్లు లేని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల వివరాలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ కార్యనిర్వహణ ఇంజినీర్ గుమ్మడం గృహ కాలనీ పరిశీలించి విద్యుత్ కల్పించుట చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

చిలక మెండంగి, బంద మెండంగి, తాడిపుట్టి, దోయవర్ మీదుగా మక్కువ మండలం బాగుజోల నుండి సాలూరు మండలం సిరివర వరకు రూ.13 కోట్లతో రహదారి, సాలూరు నుండి చిన పారన్నవలస రహదారిలో వేగావతిపై అసంపూర్ణంగా ఉన్న శివరాంపురం బ్రిడ్జిని రూ.5.95 కోట్లతో నిర్మించుటకు అంచనాలు తయారు చేయడం జరిగిందని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి తెలిపారు. 45 సచివాలయాల భవనాలు, 44 రైతు భరోసా కేంద్రాలు, 39 వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్ లు నిర్మాణం జరుగుతున్నాయని, 278 గడప గడపకు మన ప్రభుత్వం పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి. వాగ్దేవి, జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ రాజ్ కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ఇన్ ఛార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రమేష్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ,జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా ఉద్యాన అధికారి కె.వి.ఎస్.ఎన్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎ. తిరుపతయ్య, ఏపిఎంఐపి పిడి ఎల్. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి శ్రీనివాస రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి. గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధికారి కె. రామకృష్ణా రావు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎం.జేమ్స్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారి జె.శాంతీశ్వర రావు, సాలూరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 28న నగరానికి పురంధేశ్వరి రాక

పురందేశ్వరి పత్రిక విలేఖరుల సమావేశంలో పాల్గొని, అనంతరం VMRDA చిల్డ్రన్స్ అరేనా లో ఉత్తరాంధ్ర జిల్లాల జోనల్ సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ఇటీవల జీవీఎంసీ పరిధిలోని ఆరిలోవ 11 వ వార్డు సెక్టార్ - 4 లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సామజిక భవనాన్ని నిర్మిస్తుండడాన్ని తప్పుబట్టారు. తక్షణమే జీవీఎంసీ కమీషనర్, నగరపాలక మేయర్ స్పందించి ఆ కట్టడాన్ని కేవలం ఆసుపత్రి అవసరాలకు అనగా రోగుల యొక్క సహాయకులకు ఉపయోగపడే వెయిటింగ్ హాల్ గా మార్చాలని డిమాండ్ చేసారు.

అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు P విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నడూ చూడని వింతను జగన్మోహన్ రెడ్డి చేష్టల్లో తేటతెల్లమవుతుందని, కేవలం 12 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి హెలికాప్టర్ ను వాడడం, ప్రజల వద్దకు రాకపోవడం, సొంత ఇంటిలో జరిగిన హత్య విషయంలో గొడ్డలి పోటును గుండెపోటుగా మార్చిన ఘనుడు జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. ఇక అసలు విషయానికొస్తే ఎంపీ అవినాష్ రెడ్డి సిబిఐ ఎదుట అప్రూవర్ గా మారితే దోషులు శిక్ష అనుభవిస్తారని అన్నారు.

విశాఖ నగరంలో కూడా జగన్ రెడ్డి వలే అధికారులు కూడా ప్రవర్తిస్తున్నారని, ప్రధానంగా సిరిపురం కూడలిలో ఉన్న దత్ ఐలాండ్ వద్ద వైసీపీ నాయకుని యొక్క నిర్మాణ స్థలానికి రోడ్డు సూల ఉందని సిరిపురం నుండి వచ్చేవారు VIP రోడ్డు లోకి, అలాగే %ఎ్రూ% రోడ్డు నుండి సంపత్ వినాయగర్ రోడ్డుకు వెళ్లే సిగ్నల్ జంక్షన్ ను మూసివేసి వన్ వే గా మార్చడం, దత్ ఐలాండ్ బిల్డింగ్ ముందు ఉన్న రోడ్డును నైట్ మార్కెట్ ఫుడ్ కోర్ట్ గా మార్చడమనేది ప్రస్తుత ప్రభుత్వ పిచ్చి ఆలోచన అని, ఇటువంటి పిచ్చితుగ్లక్ పనులు మానుకొని, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ మహిళా మోర్చా జోనల్ ఇంచార్జి వత్సవాయి రోహిణి పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 26-07-2023


## ప్రమాదస్థాయిలో భారీ వర్షాలు

వేసవికాలం అత్యధిక వేడిమితో తీవ్రనష్టం కలిగించి వెళ్లిన వెంటనే వర్షాకాలం అసహజ రీతిలో మానవాళికి నష్టం కలిగిస్తోంది. ఎన్నడూలేని విధంగా హిమాలయాలలో వరదలు సంభవించడం, కులూమనాలీ వంటి పర్యాటక ప్రాంతాలలో ఉన్న కొద్దిపాటి మట్టి గల ప్రాంతాలు వరదధాటికి కోసుకునిపోవడం, ప్రకృతి వైపరీత్యాన్ని గుర్తు చేస్తోంది. మనుష్యుల స్వార్థం, దురాశ ప్రకృతి వనరులను నాశనం చేస్తున్నాయి. అనైతిక ప్రవర్తనతో చెట్లను నరికివేయడం, నీరు ప్రవహించే మార్గాలను ఆక్రమించి ఇళ్లు నిర్మించడం, కొండలను రాళ్లకోసం పిండిచేయడం, నదులలోని ఇసుకను పరిమాణానికి మించి తోడి వేయడం, జాతీయ పర్యావరణ బృందం ఆక్షేపిస్తున్నా వినకుండా ప్రభుత్వాలు సహితం ప్రకృతికి వ్యతిరేకమైన కార్యకలాపాలు కొనసాగించడం మనకి ముందు పెద్ద ప్రమాదమే ఉందని తెలియజేస్తున్నాయి.

కేదార్‌నాథ్, బద్రీనాథ్ వంటి పుణ్యక్షేత్రాలకు పెరుగుతున్న జనాదరణకు అనుగుణంగా ఎటువంటి ఏర్పాట్లు ప్రభుత్వం చేయకపోగా, ఇటువంటి వరదలు వచ్చినప్పుడు సహాయక చర్యలు తీసుకునే ఏర్పాట్లు, ముందస్తు హెచ్చరికలు కూడా ఏమీ చెయ్యట్లేదు. పరిమిత స్థాయిలో భక్తులను అనుమతించి తగిన జాగ్రత్తలను పాటించడం ద్వారా ఇటువంటి సందర్భాలలో అధిక జన నష్టాన్ని నివారించే ప్రయత్నం చేయవచ్చు.

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడగాడ్పులు తట్టుకోలేక పక్షులు నేలరాలినట్టు మనుషులు కూడా తట్టుకోలేకపోయారు. ఫ్యాన్లు, ఏసిల వాడకం అధికమయ్యింది. వాతావరణంలో వచ్చిన మార్పు కారణంగా వర్షాకాలంలో విపరీతంగా, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గాలి సరిపోక, ఫ్యాన్లకు బదులు ఏసిలనే ఫ్యాన్లుగా వాడుతున్నారు చాలామంది. దీని కారణంగా వాతావరణంలో అనేకానేక మార్పులు చోటుచేసు కుంటున్నాయి. చెట్లను పెంచకపోవడం వల్ల వాతావరణంలో వచ్చే మార్పులకు రానున్న కాలంలో ఆక్సిజన్ (ప్రాణవాయువు) కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉందని విజ్ఞాన శాస్త్ర నిపుణులు పదే పదే హెచ్చరిస్తున్నారు.

వాతావరణ కాలుష్యాన్ని నివారించడం వల్ల ప్రకృతికి మేలు చేసినవారౌతారని కొందరు అంటుంటే, లాక్‌డౌన్ కారణంగా అందరూ ఇంటి వద్దనే ఉండటం వలన వాతావరణంలో కాలుష్యం ఇంచుమించు తగ్గిపోయి తేమ పెరిగిపోయిందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఈ తేమ కారణంగా కేరళ నుంచి రాజస్థాన్ వైపు వెళ్ళిన ఋతుపవనాలు తిరోగమనంలో ఈ తేమ కారణంగా మధ్యప్రదేశ్ ప్రాంతంలో ఆగిపోయి అధిక వర్షపాతాన్ని నమోదు చేస్తున్నాయని వాదిస్తున్నారు.

ఏది ఏమైనా, మానవుడు ప్రకృతిని ఆశ్రయించి ఉన్నప్పుడు ప్రకృతిని అనుసరించడం కూడా అంతే ముఖ్యమైన విషయంగా పరిగణించడం చాలా ముఖ్యం.

ఈ మధ్య కాలంలో నిర్మితమౌతున్న భవనాలు పూర్వ పద్ధతులలో కాక, కెమికల్స్ (రసాయనాలు) ఉపయోగించి నిర్మిస్తున్నారు. ఇటువంటి భవనాలను పూర్వపు పద్ధతిలో నీటితో తడపవలసిన అవసరం ఉండటం లేదు. ఈ రసాయనాల కారణంగా వాతావరణంలోని తేమంతా ఆవిరైపోతోంది. దాని ప్రభావం ఆ ప్రాంతంలో నివసించే ప్రజల ఆరోగ్యంపై ఉంటోంది. అటువంటి వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా అనేకానేక కొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. సాంకేతికత పెరుగుతోందన్న ఆనందం కొంతైతే, దాని వెనుక వచ్చే ఆపదలు కోకొల్లలుగా ఉన్నాయి, ఇది గ్రహించే లోపు జరిగే విపత్తులు జరిగిపోతున్నాయి.

ప్రకృతి ప్రకోపానికి యావత్ ప్రపంచం బలవ్వడం ఈ మధ్య అధికంగా చూస్తున్నాము. మానవ తప్పిదాల, నిర్లక్ష్యాల కారణంగా కోపగించిన ప్రకృతి పంచభూతాల ద్వారా స్పందనను తెలియజేస్తోంది. టొర్నెడోలతో గాలి, కార్చిచ్చు ద్వారా అడవులను దహనం చేస్తూ అగ్ని, అదుపులేని వర్షాలతో నీరు, భూకంపాలతో భూమి, ఉరుములు, మెరుపులు, పిడుగులతో ఆకాశం మానవాళిపై పగతీర్చుకుంటున్నాయా అన్నట్టు మారిపోయింది వాతావరణం.

ఇప్పటికైనా మనిషి ప్రకృతితో మమేకమైయ్యే జీవనశైలిని అవలంబించడం ప్రారంభిస్తే, భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు సంభవించకపోవచ్చు. మానవాళికి నష్టం కలగకపోవచ్చు.

## జీవియంసి మండలి సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవియంసి మండలి సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించిన జీవియంసి మండలి సమీక్ష సమావేశం లో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గోవడం జరిగింది.

సమీక్ష సమావేశంలో బాగంగా అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో భీమిలి నియోజకవర్గం లో ఉన్న జీవియంసి వార్డు లలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని,అర్హత ఉండి అందని వారికి జగనన్న సురక్ష లో అందివ్వడం జరిగిందని,అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటన కు వెళ్ళినప్పుడు గుర్తించిన సమస్యలు ఏవైతే ఉన్నాయో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాలు చేపట్టడం, రోడ్లు డ్రైనేజీ లు మరమ్మతులు చేపట్టడం, త్రాగునీటి సమస్యలు పరిష్కారం, విద్యుత్ సమస్యలు పరిష్కారం, పార్కు లు అభివృద్ధి చేయడం జరిగిందని,ఇప్పుడు ప్రధానంగా భీమిలి జీవియంసి మదురవాడ పరిధిలో హౌసింగ్ బోర్డు కోలనీలు నిర్మాణం చేపట్టే విధానంలో జీవియంసి వారు స్వాధీనం చేసుకోలేదు దాని వలన స్థానికులు ఎవరైతే ఉన్నారో వారందరికి మౌళిక సదుపాయాలు కల్పించడం లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.దీనిపై ఓ కమిటీ వేసి హౌసింగ్ బోర్డు జీవియంసి లో విలీనం అయ్యే విధంగా చేయాలని చేయకపోవడం వలన స్థానికులు ఇంటి పన్ను కటడం లేదు దాని వలన వీరికి రోడ్లు వేయడం త్రాగునీరు సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం కుదరడం లేదని ఎప్పుడైతే జీవియంసి లో విలీనం చేస్తామని అలా చేస్తామో ప్రజలకు మౌళిక వసతులు కల్పించడం జరుగుతుంది కనుక త్వరతిగతిన పూర్తి చేయాలని అలాగే మదురవాడ జోన్ పరిధి చంద్రం పాలెం హైస్కూల్ వద్ద తరుచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి చాలా మంది క్షతగాత్రులు అవుతున్నారని, ప్రాణాపాయాలు సంభవిస్తున్నాయని పుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,అలాగే మదురవాడ రేవళ్ళపాలెం లో మాస్టర్ ప్లాన్ రోడ్లు, సింహాచలం బిఆర్టియస్ రోడ్లు నిర్మాణం చేపట్టాలని సమీక్ష సమావేశం లో ప్రస్తావించారు.

## అపోలో లో అరుదైన ' కవాట 'మార్పిడి చికిత్స



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గుండె ఎడమ కవటం మూసుకుపోయి , శరీరంలో ప్రధాన అవయవాలు కాలేయము మూత్రపిండాలు కూడా పాక్షికంగా దెబ్బతిని

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధునికి అపోలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాలకు కాపాడింది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన బానూజీ రావు(78 )గుండె ఎడమ కావటం మూసుకు పోవడంతో రక్తప్రసరణ సరిగా జరగకపోవడంతో ఊపిరితిత్తులు , శరీర ఇతర భాగాల్లో నీరు చేరుకుంది. అపోలో కార్డియాలజీ విభాగం వైద్య పరీక్షలు నిర్వహించి రోగికి ఎడమకవాటం మార్పిడి అవసరమని నిర్ధారించారు. అయితే ఈ రోగికి హృద్రోగ సమస్యతో పాటు,ఇతర అవయవాలు కూడా పాక్షికంగా పాడై ఉండడంతో ఓపెన్ హార్ట్ సర్జరీకి వీలుపడదని కార్డియాలజీ విభాగం నిర్ధారించింది. అపోలో కార్డియాలజీ వైద్య బృందం సాహసోపేతంగా కుడి తొడ భాగం నుండి చిన్న రంధ్రం చేసి గుండెలో 27.5 ఎం ఎం కవాటం ట్రాన్స్కెథటర్ ట్రాన్స్ కెథటర్ మైట్రల్ వాల్వ్ రిప్లేసిమెంట్ ప్రక్రియ చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉండి దినవారి చర్యలు చేసుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉన్న బానూజ రావు వారం రోజుల్లోనే కోల్కొని సాధారణ స్థితికి వచ్చాడు.

## ఏపీలో లక్షా 20 వేల కోట్లతో సాగరమాల ప్రాజెక్టులు



న్యూఢిల్లీ: సాగరమాల కింద ఆంధ్రప్రదేశ్‌లోలక్షా 20 వేల కోట్ల రూపాయలతో 113ప్రాజెక్టులు చేపట్టినట్లు కేంద్ర పోర్టులు, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ పేర్కొన్నారు. రాజ్యసభలో మంగళవారం విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. సాగరమాల ప్రోగ్రాం కింద ప్రస్తుతం ఉన్న పోర్టులు, టెర్మినల్స్, రోల్ ఆన్, రోల్ ఆఫ్, టూరిజం జెట్టీల ఆధునీకరణ, పోర్టుల కనెక్టివిటీ, విస్తరణ, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు వంటి ప్రాజక్టులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు, స్టేట్ మారిటైం బోర్డులు, మేజర్ పోర్టులు, పబ్లిక్ రంగం ప్రైవేటు భాగస్వామ్యంతోస్పెషల్ పర్పస్ వెహికల్ సమన్వయంతో ప్రాజెక్టులను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విశాఖ పోర్ట్ అథారిటీ, ఎన్‌హెచ్ఏఐ, రాష్ట్ర రోడ్ విభాగం, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్, ఇండియన్ రైల్వే, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ, గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ, విద్యుత్ శాఖ, ఐఆర్ ఎస్, ఏపీ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్, ఏపీ మారిటైం బోర్డు మెదలగు సంస్థలు ఇంప్లిమెంటింగ్ ఏజన్సీలుగా వ్యవహరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో చేపట్టిన మొత్తం ప్రాజెక్టుల్లో ఇప్పటికే 32 వేల కోట్లతో చేపట్టిన 36 ప్రాజక్టులు పూర్తి చేశామని, మిగిలిన రూ.91వేల కోట్లతో చేపట్టిన 77 ప్రాజక్టులు వివిధ దశల్లో ఉన్నట్లు మంత్రి వివరించారు. పోర్టు ఆధునీకరణ, కనెక్టివిటీ పెంపు,పరిసర ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధి, కోస్టల్ కమ్యూనిటీ డెవలప్మెంట్, కోస్టల్ షిప్పింగ్, ఇన్ ల్యాండ్ వాటర్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి రూ.32210 కోట్లతో చేపట్టిన 36 ప్రాజెక్టులుపూర్తయ్యాయని తెలిపారు. అలాగే రూ.17,741 కోట్లతో చేపట్టిన 27 ప్రాజెక్టులు పురోగతి దశలోనూ, రూ.73527 కోట్లతో చేపట్టిన మిగిలిన 50 ప్రాజెక్టులు అమలు దశలోనూ ఉన్నట్లు మంత్రి తెలిపారు.

## కాలువల్లో వ్యర్థాలు కలవకుండా సమగ్ర కార్యాచరణ



కాకినాడ, (విశాఖ సమాచారమ్): వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పరిశ్రమలు నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించేలా చూడాలని.. తాగు, సాగునీటి కాలువల్లో వ్యర్థాలు కలవకుండా సమగ్ర కార్యాచరణతో, సమన్వయంతో పనిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. పరిశ్రమలు, ఎపీఐఐసీ, గ్రౌండ్ వాటర్, రవాణా, అగ్నిమాపక, పంచాయతీ, ఫ్యాక్టరీస్, పొల్యూషన్, ఫుడ్ కంట్రోల్ తదితర శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో పరిశ్రమలు వ్యర్థాల నిర్వహణకు సంబంధించి నిబంధనలను పాటించేలా చూడాలని, కాలువలు కలుషితం కాకుండా పర్యవేక్షించాలని.. ప్రధానంగా సామర్లకోట కాలువపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. పారిశ్రామిక యూనిట్లకు సత్వర అనుమతుల జారీకి అమల్లో ఉన్న ఏపీ సింగిల్ డెస్క్ విధానం కింద 2023, జూన్ 26 నుంచి జులై 23 వరకు మొత్తం 60 దరఖాస్తులకు గాను 46 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 14 దరఖాస్తులను వివిధ శాఖల పరిధిలో నిర్దిష్ట ఎస్ఎల్ఏ గడువులోగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలకు సంబంధించి పారిశ్రామిక అభివృద్ధి విధానాలు, వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం పథకం పరిధిలో 31 యూనిట్లకు వివిధ ప్రోత్సాహకాల క్రింద రూ. 63.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా హజార్డస్, రెడ్ కేటగిరీలలోని 71 ఫ్యాక్టరీల తనిఖీ పూర్తయినందున ఆరెంజ్ కేటగిరీలోని 179 ఫ్యాక్టరీల తనిఖీలను కూడా వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. తయారీ, సేవారంగ యూనిట్ల ఏర్పాటుకు ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) కింద అందిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు బ్యాంకులు చొరవచూపాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం టి.మురళి, ఏడీ కె.కృష్ణారావు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ, ఆర్టీవో పి.సాయి ప్రసాద్, అగ్నిమాపక అధికారి ఎస్.సురేంద్ర ఆనంద్, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్, సోషల్ వెల్ఫేర్ జేడీ డీవీ రమణ మూర్తి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ బి.సందీప్, ఎస్సీ, ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ మెంబర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్సులు తీసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు



పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలకు ముందుగా అడ్వాన్సులు తీసుకుని పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం జరిగితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతు భరోసా, కేంద్రాలు, వెల్నెస్ సెంటర్ల నిర్మాణాపు పనుల పురోగతిపై సమీక్షించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో భౌతికంగాను, రంపచోడవరం డివిజన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లోను సమీక్షించారు. ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ పెండింగ్ బిల్లులుపై ఆరా తీసారు. భవన నిర్మాణాలు పూర్తి చేసిన పనులకు వెంటనే బిల్లులు ఆన్లైన్ లో పొందు పరచాలని ఆదేశించారు. చింతపల్లి, జి.మాడుగుల, అరకు వ్యాలీ మండలాల్లో అడ్వాన్సులు తీసుకుని పనులు చేయడం లేదని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. అడ్వాన్సులు పొంది పనులు చేయని కాంట్రాక్టర్లపై తాహశీల్దారులను ఆదేశించారు. చర్యలు తీసుకోవాలని పూర్తైన భవనాలు సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. నిర్మాణపు పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని సూచించారు. విద్యుత్తు పరికరాలు, టైల్స్ కొనుగోలులో నాణ్యతలు పాటించాలని చెప్పారు. మండలాల వారీగా భవన నిర్మాణ స్థాయిలు అడిగి తెలుసుకుని వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇసుక సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం ఐటిడిఏ పి ఓ సూరజ్ గనోరే, పంచాయతీ రాజ్ (పి ఐ యు) ఇ ఇ కె. లావణ్య కుమార్, పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య, పడాల్ పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ డి. ఇ. ఇ.లు, ఎ. ఇ. ఇలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ కె కె రాజు గారు ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఈరోజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను శ్రీ కె కె రాజు గారికి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## 87 వ వార్డ్ ప్రభుత్వ భూమి మరియు స్మశానం ఆక్రమణపై చర్యలేవి ?



గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 87వ వార్డ్ లో ఎంవీవీ మరియు ఎంకె వారు తన సొంత ప్రయోజనాల కొరకు ప్రభుత్వ భూమి మరియు స్మశానాని కబ్జా చేసి నిర్మాణం చేయడం జరుగుతుంది అని జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం లో కార్పొరేటర్ బొండా జగన్నాథం అన్నారు .ఈ విషయం పై పలుమార్లు మేయర్ మరియు కమ్మిషనర్ కు విన్నవించడం జరిగిందని, కాని ఏటివంటి చెర్యలు లేవు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మిస్తున్న నిర్మాణానికి ప్లాన్ అప్రూవల్ ఎలా ఇచ్చారో తెలియడం లేదు అన్నారు . సుమారు 2000 ప్లాట్లు నిర్మించి వినియోగంలోకి వచ్చాక వాటి నుండి వచ్చే వృధా వ్యర్థాలు నీరు పోవుటకు మా 87వ వార్డు ప్రధాన కాలము నుండి ప్రవహించాలి. ఈ ప్రధాన కాలవను అభివృద్ధి చెయ్యాలని ఈ సందర్భంగా కోరారు.

## ట్రైనీ కలెక్టర్లు బృందం ఏజెన్సీలో పర్యటన



పాడేరు, (విశాఖ సమాచారమ్): సీతారామరాజు జిల్లా పాడేరు పరిధిలో ట్రైనీ కలెక్టర్స్ 10మంది మంగళవారం ఏజెన్సీలో పర్యటించారు. మొదట మొదపల్లి గ్రామాన్ని సందర్శించి కాఫీ తోటలు చూడటం జరిగింది. అక్కడ ఆ గ్రామ సభ్యులతో మాట్లాడటం జరిగింది. అలాగే అక్కడ నుంచి వీడి వీకే మూర్ట్ ను సంద్శించందం జరిగింది .కలెక్టర్ బంగ్లాను సందర్శించారు. అక్కడ కలెక్టర్ సార్ ఇంటరాక్ట్ కావటమైనది అక్కడనుండిమోదకొండమ్మ గుడి దగ్గర దర్శనం చేసుకుని దల్లపల్లి వవ్యూ పాయింట్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో వి. అభిషేక్ , అసిస్టెంట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవ, డి ఆర్ డి ఎ పి డి, వి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఫూల్ మఖానాలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు!



లోటస్ సీడ్స్, ఫూల్ మఖానా... ఇవి చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసిన అల్పాహారం. దక్షిణ భారతదేశంలో కంటే ఉత్తర భారతదేశంలోనే వీటిని అధికంగా తింటారు. వీటిని ఎలా వండుకొని తిన్నా రుచికి రుచికి ఆరోగ్యానికి ఆరోగ్యం. అయితే వండిన తినడం కంటే కూడా పచ్చివి తింటేనే మస్తు మస్తు పోషకాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నిద్రలేమి సమస్యతో బాధపడే వారు ఫూల్ మఖానా తింటే మంచిదని వివరిస్తున్నారు.

**గ్లాసెడు పాలు తాగి ఫూల్ మఖానా తిన్నారంటే మస్తు నిద్ర:** ఆందోళన, నిద్రలేమి, నిద్ర పట్టకపోవడం వంటి సమస్యల వల్ల చాలా మందికి నిద్రకు దూరం అవుతున్నారు. అలాంటి వాళ్లకు మధ్యలో ఒక్కసారి కూడా మెలుకువ రాకుండా బాగా నిద్రపోవాలంటే రాత్రిపూట గ్లాసెడు పాలు తాగి ఆ తర్వాత ఈ ఫూల్ మఖానా తింటే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మీరు గనుక నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నట్లు అయితే ఈ చిట్కాను కచ్చితంగా పాటించి చూడండి. మంచి ఫలితాలు వస్తాయి.

**గర్భిణులు, బాలింతలకు మరింత మంచిది:** లోటస్ సీడ్స్ తినడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు వంటి పెద్ద రోగాలు దరిచేరవట. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయని.. కేలరీలు తక్కువగా ఉంటాయని తెలుస్తోంది. అలాగే సోడియం కూడా తక్కువగా ఉంటుందట. కాబట్టి రక్తపోటు ఉన్నవారు కూడా దీన్ని తినవచ్చు. పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి అరటి పండు తిన్నంత బలం వస్తుంది. గర్భిణులు, బాలింతలకు ఫూల్ మఖానా మరింత మేలు చేస్తుంది. రక్తహీనత రాకుండా చేయడం, వచ్చిన వారిలో తగ్గించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది.

**నూనెలో వేయించడానికి బదులు పెనం మీద వేయించుకోండి:** యాంటీ ఆక్సిడెంట్లలో ముఖ్యమైన గాలిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి చర్మాన్ని మంచిగా మెరిపిస్తాయి. అయితే వీటిని నూనెలో వేయించకుండా నేరుగా పెనం మీద వేయించుకొని తినాలి. పచ్చివి తింటే మరింత మంచిది. వీటిని తింటే ఆకలి పెరుగుతుంది. అలాగని బరువు పెరుగుతారని అస్సలే అనుకోవద్దు. ఆకలి వేసినా బరువు తగ్గించడంలోనూ ఫూల్ మఖానా ముందే ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అడ్డుకుంటుంది.

**ఈ తామర గింజలు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి:** ఇందులో హానికారక శాచురేటెడ్ కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. పీచు కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని తింటే గుండె జబ్బులు రావు. మలబద్ధకం సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చు. ఫూల్ మఖానాతో వండిన వంటల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కాబట్టి కాస్త తిన్నా పొట్ట నిండిన భావన వస్తుంది. అలాగే మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటివి రాకుండా అడ్డుకుంటాయి. ఈ తామర గింజలను తింటే శరీరంలోని వ్యర్థాలను ఇవి బయటకు పంపిస్తాయి.

# పొట్ట తగ్గాడానికి వెల్లుల్లి, తేనె ఇలా తినండి!



మీరు బరువు తగ్గడానికి సహజమైన మరియు సమర్థవంతమైన మార్గం కోసం చూస్తున్నట్లయితే, వెల్లుల్లి మరియు తేనె యొక్క శక్తివంతమైన కలయిక మీరు ప్రయత్నించవలసిన మొదటి విషయం.

వెల్లుల్లి మరియు తేనె రెండూ వాటి ఔషధ గుణాల కోసం పురాతన కాలం నుండి ఉపయోగించబడుతున్నాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి గుండె ఆరోగ్యాన్ని రక్షించడం వరకు మీకు వివిధ ప్రయోజనాలను అందిస్తుంది.

అలాగే, ఈ కలయిక మీ శరీర బరువును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని ఇంట్లో ఎలా తయారు చేసుకోవాలి? ఈ కథనంలో బరువు తగ్గడంలో మీకు ఎలా సహాయపడుతుందో తెలుసుకోండి.

**జీవక్రియను పెంచుతుంది :** వెల్లుల్లి దాని థర్మోజెనిక్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. అంటే శరీరంలోని మెటబాలిక్ రేటును పెంచడానికి ఇది సహాయపడుతుంది. వెల్లుల్లిని తేనెలో కలిపితే, అది సహజ చక్కెరలను శక్తి వనరుగా అందిస్తుంది. ఈ కలయిక జీవక్రియను మెరుగుపరుస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఆకలి అనుభూతిని తగ్గిస్తుంది వెల్లుల్లి మరియు తేనె రెండూ మీ ఆకలిని అణిచివేసే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. వెల్లుల్లి మిమ్మల్ని సంతృప్తి పరిచే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది.

తేనె, మరోవైపు, మీ తీపిని ఆరోగ్యకరమైన రీతిలో సంతృప్తిపరచడం ద్వారా ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది. ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది మరియు బరువు తగ్గడానికి దారితీస్తుంది.

**జీర్ణక్రియకు తోడ్పడుతుంది :** వెల్లుల్లి మరియు తేనె సాంప్రదాయకంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. వెల్లుల్లి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, తేనె జీర్ణవ్యవస్థను ఉపశమనం చేస్తుంది. ఆరోగ్యకరమైన గట్‌ను ప్రోత్సహించ డం ద్వారా, ఈ సమ్మేళనం జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది మరియు బరువు పెరగకుండా చేస్తుంది.

**రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది:** ఊబకాయం మధుమేహంతో ముడిపడి ఉంటుంది. అందువల్ల, బరువు నిర్వహణకు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా నిర్వహించడం చాలా ముఖ్యం. వెల్లుల్లి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటుంది మరియు తేనె తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.

ఇది రక్తంలో చక్కెర రోగులలో నెమ్మదిగా మరియు క్రమంగా పెరుగుదలను మాత్రమే కలిగిస్తుంది. అలాగే, వెల్లుల్లి మరియు తేనె కలయిక బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారించడంలో సహాయపడుతుంది మరియు బరువు పెరిగే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తుంది:** వెల్లుల్లి మరియు తేనె రెండింటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ మరియు ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సహాయపడతాయి. యాంట ఆక్సిడెంట్లు మీ మొత్తం ఆరోగ్యానికి మరియు బరువు తగ్గడంలో సహాయపడతాయి.

**వెల్లుల్లి మరియు తేనె ఉపయోగించడం ఎలా?** కావాల్సినవి: వెల్లుల్లి యొక్క 1 లవంగం 1 కప్పు ముడి తేనె

తయారుచేయు విధానం: వెల్లుల్లి రెబ్బలు ఒలిచి మెత్తగా రుబ్బుకోవాలి. మిశ్రమం మీద తేనె పోసి బాగా కలపాలి. దీన్ని గాలి చొరబడని గాజు సీసాలో వేసి మూతపెట్టి ఒక వారం పాటు నాననివ్వాలి. ఒక వారం తరువాత, వెల్లుల్లి మరియు తేనె మిశ్రమం ఉపయోగించడానికి సిద్ధంగా ఉంటుంది.

మీ బరువు తగ్గించే ప్రయాణంలో వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని చేర్చుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పైన ఇచ్చిన రెసిపీని అనుసరించడం ద్వారా మీరు ఇంట్లో వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని సులభంగా తయారు చేసుకోవచ్చు.

# షుగర్ ఫ్రీ ఫ్రూట్స్, డ్రై ఫ్రూట్స్ మరియు ఫ్రూట్ జ్యూస్




ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చూస్తున్నారా? శరీరంలో చక్కెర తీసుకోవడం తగ్గించండి. షుగర్ ఫ్రీ ఫ్రూట్స్ మరియు షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్ లిస్ట్ ఇక్కడ ఉంది.

నేటి యుగంలో మిమ్మల్ని ఫిట్టర్ మరియు హెల్తీగా మార్చే జీవనశైలిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తొలగించాల్సిన ఒక విషయం చక్కెర. ఊబకాయం వంటి వివిధ పరిస్థితులకు చక్కెర ప్రధాన కారణమని తెలిసింది. మీరు ప్రాసెస్ చేసిన చక్కెరలను వదులుకున్నప్పటికీ, మీరు పండ్ల చక్కెర అంశానికి కొత్తవారు కావచ్చు.

**షుగర్ ఫ్రీ ఫ్రూట్స్:** డయాబెటిక్ పేషెంట్లు తమ షుగర్ లెవెల్స్‌పై చెక్ పెట్టాలి. అనేక రకాల పండ్లలో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది లేదా పూర్తిగా ఉండదు. అలాంటి పండ్ల కోసం మనం షుగర్ ఫ్రీ ఫ్రూట్స్ అనే పదాన్ని ఉపయోగిస్తాము. సహజంగా చక్కెర లేని పండ్లు ఇక్కడ జాబితా చేయబడ్డాయి.

1. **బొప్పాయి:** పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో సోడియం తక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఇది తక్కువ కొలెస్ట్రాల్ మరియు తక్కువ చక్కెర కంటెంట్‌తో సంబంధం కలిగి ఉంటుంది. తక్కువ సోడియం కంటెంట్ మరియు లైకోపీన్ యొక్క ఉనికి గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది మరియు రక్త ప్రవాహాన్ని నియంత్రిస్తుంది.బొప్పాయి విటమిన్ ఎ, సి మరియు ప్రోటీన్ వంటి పోషకాలను అందిస్తుంది. ఇందులో మంచి ఫైబర్ కూడా ఉంటుంది. షుగర్ ఫ్రీ ఫ్రూట్ వివిధ రకాల క్యాన్సర్ల నుండి కూడా రక్షిస్తుంది.

2. **దోసకాయ:** పండు వేసవి కాలంలో ప్రసిద్ధి చెందింది. ఇది శరీరంపై శీతలీకరణ మరియు హైడ్రేటింగ్ ప్రభావాన్ని అందిస్తుంది కాబట్టి ఇది సలాడ్‌ల కోసం విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఎలాంటి డైట్ ప్లాన్ కోసం, పోషకాహార నిపుణులు ఎల్లప్పుడూ దోసకాయలను చేర్చమని సూచిస్తారు. పొటాషియం మరియు విటమిన్ సి దోసకాయలో లభించే పోషకాలు. మీరు వాటిని శాండ్‌విచ్‌లు, సూప్‌లు మరియు పాస్తాలో కూడా ఉపయోగించవచ్చు.

3. **నిమ్మకాయలు:** మీరు మీ డైట్ ప్లాన్‌లో షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌గా నిమ్మకాయలను చేర్చుకోవచ్చు. ఇందులో అధిక మొత్తంలో విట మిన్ సి ఉంటుంది. అలాగే, యాంటీ ఆక్సిడెంట్ కంటెం ట్ రిఫ్రెష్ షుగర్ ఫ్రీ డ్రింక్స్‌కు ఇది మంచి ఎంపిక. ఒక గ్లాసు నీళ్లతో నిమ్మరసం కూడా బరువు తగ్గించే డైట్‌కి మంచి జోడింపు.

4. **జామపండ్లు :** జామ అనేది అధిక ఫైబర్ కలిగిన పండు, ఇది మధుమేహ వ్యాధికి ఉపయోగపడుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనానికి సహాయపడుతుంది మరియు అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది.

అలాగే, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఏకైక తక్కువ చక్కెర పండు ఇది. గమనించదగ్గ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే జామ పండ్లలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇంకా, ఇది టైప్ 2 డయాబెటిస్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ ప్రయోజనాలు తక్కువ షుగర్ డైట్ ప్లాన్‌కి ఇది మంచి ఎంపిక.

5. **పుచ్చకాయలు:** పుచ్చకాయ అనేది అధిక మొత్తంలో విటమిన్ సి కలిగి ఉండే ఒక హైడ్రేటింగ్ పండు. గమనించదగ్గ వాస్తవం ఏమిటంటే 100 గ్రాముల పండులో కేవలం ఆరు గ్రాముల చక్కెర ఉంటుంది. జామపండ్ల మాదిరిగానే, పుచ్చకాయలలో గ్లైసెమిక్ లోడ్ చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి మీరు పుచ్చకాయ తింటే, మీ రక్తంలో చక్కెర స్థాయిలు తక్షణమే పెరగవు.

6. **అవోకాడో:** పోషకాహార నిపుణులు అవోకాడోను ఆహార ప్రణాళికలకు ఉత్తమమైన వస్తువుగా ఇష్టపడతారు. దీనికి కారణం అధిక మొత్తంలో పోషకాలు మరియు తక్కువ చక్కెర కంటెంట్. అలాగే, అవకాడోలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది.

7. **ద్రాక్షపండు:** డైటీషియన్లు మరియు పోషకాహార నిపుణుల కోసం, ద్రాక్షపండ్లు డైట్ ప్లాన్‌లో ముఖ్యమైన భాగంగా ఉంటాయి. ద్రాక్షపండులో తక్కువ మొత్తంలో చక్కెర ఉంటుంది మరియు షుగర్-కాన్షియస్ కోసం కొవ్వు రహితంగా ఉంటుంది. దగ్గు మరియు జలుబు పరిస్థితులలో పండు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. ఇది మంచి మొత్తంలో విటమిన్ సి కంటెంట్‌ను కలిగి ఉంటుంది మరియు స్కర్వీ నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది.

8. **స్ట్రాబెర్రీలు & బ్లాక్బెర్రీస్:** స్ట్రాబెర్రీలో ఉండే పోషకాల గురించి అందరికీ తెలుసు. 100 గ్రాములలో, 5 గ్రాముల చక్కెర కంటెంట్, 2 గ్రాముల ప్రోటీన్ మరియు 5.5 గ్రాముల ఫైబర్ కంటెంట్ ఉంటుంది. అలాగే, బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ చక్కెర రహిత పండ్లు మంచి ఆహార ఎంపికగా ఉంటాయి.

9. **కివి :** కివీఫ్రూట్ అని కూడా పిలువబడే ఆకుపచ్చ రంగు పండు విటమిన్ సి మరియు ఫైబర్ యొక్క గొప్ప మూలం. ఇంకా, ఒక కివీ ముక్కలో కేవలం 6 గ్రాముల చక్కెరతో, ఇది ఒక మంచి షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌ని వెతుకుతున్న వారికి అందిస్తుంది.

10. **టమోటాలు:** టొమాటోలు విటమిన్ ఎతో నిండి ఉన్నాయి మరియు మధుమేహం ఉన్న రోగులకు సూపర్ ఫుడ్. అధ్యయనాల ప్రకారం, ఈ పండ్లు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి మరియు గుండె ఆరోగ్యానికి మంచివి. లైకోపీన్ ఉనికి దీనికి కారణం.

11. పీచెస్ పీచ్‌లు రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడతాయి. పీచుల్లో క్యాలరీల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది మరియు విటమిన్ సి, ఎ మరియు పొటాషియం యొక్క మంచి చక్కెర రహిత మూలంగా ప్రసిద్ధి చెందింది. ఇది (సిఫార్సు చేయబడిన ఆహారం తీసుకోవడం) ఆర్‌డిఐ మొత్తాన్ని మెరుగుపరచడానికి ఉపయోగ పడుతుంది. ఇందులో 2 గ్రాముల ఫైబర్ మరియు 1.3 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. అలాగే, 100 గ్రాముల సర్వింగ్‌కు ఆర్‌డిఐ మొత్తం దాదాపు 20%.

12. **సీతాఫలం :** సీతాఫలం దాని సున్నా చక్కెర కంటెంట్‌కు ప్రసిద్ధి చెందింది మరియు వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు సీతాఫలంలో 13 గ్రాముల కంటే తక్కువ చక్కెర మరియు ఫైబర్, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు (సిఫార్సు చేయబడిన డైటరీ అలవెన్సులు) ఆర్‌డిఎ స్థాయిలలో ఉంటాయి.

**షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్ :** పండ్ల రసం ఆరోగ్యకరమైన పానీయాలలో ఒకటి. ఎక్కువ ప్రయోజనాలను పొందేందుకు, ఎలాంటి చక్కెరను జోడించకుండా పండ్ల రసాన్ని తీసుకోవడం ఉత్తమమైన మార్గం. కొన్ని షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్‌లు క్రింద ఇవ్వబడ్డాయి.

1. **టమోటా రసం :** టొమాటో జ్యూస్‌ని హెల్త్ డ్రింక్‌గా ఉపయోగించడం విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది రుచికరమైన చక్కెర రహిత పండ్ల రసం, ఇందులో అధిక పోషకాలు ఉంటాయి. ఒకే 250 ml సర్వింగ్‌లో కింది మొత్తంలో పోషకాలు ఉంటాయి.

2. **ఆపిల్ రసం:** అత్యంత ఆసక్తికరమైన రసాలలో ఒకటి, ఆపిల్ రసం, రెండు రకాలుగా అందుబాటులో ఉంది. మొదటిది పల్ప్ కంటెంట్ కలిగి ఉన్న మేఘావృతమైన రసం. మరొకటి స్పష్టమైన ఆపిల్ రసం. జ్యూస్‌లో మితమైన పొటాషియం ఉంటుంది, ఇది ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది. ఇది నరాల సంకేతాలు మరియు గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది. గుజ్జు రసంలో స్పష్టమైన రసం కంటే 2 నుండి 5 రెట్లు ఎక్కువ యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉంటుంది.

3. **ఆరెంజ్ :** జ్యూస్ అత్యంత ప్రజాదరణ పొందిన మరియు ఇష్టపడే జ్యూస్ రకాల్లో ఒకటి, ఆరెంజ్ జ్యూస్ సాధారణ పండ్లలో అత్యుత్తమ పోషక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా అల్పాహారం సమయంలో వినియోగించబడుతుంది మరియు పోషకాల యొక్క క్రింది కంటెంట్ విలువలను కలిగి ఉంటుంది:

జ్యూస్ ఆరోగ్యానికి మంచిదని మరియు యాంటీఆక్సిడెంట్ మరియు విటమిన్ సి యొక్క అధిక విలువను కలిగి ఉందని కనుగొనబడింది. కొన్ని నారింజ రకాలు ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే కాల్షియం యొక్క మంచి మొత్తాన్ని కలిగి ఉంటాయి.

4. **ద్రాక్షపండు రసం:** గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్, గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్ అనేది యాంటీఆక్సిడెంట్-రిచ్ డ్రింక్ మరియు వ్యాధులతో ప్రభావవంతంగా పోరాడటానికి సహాయపడుతుంది. ఈ షుగర్ ఫ్రీ జ్యూస్‌లోని పోషకాలు క్రింది విధంగా ఉన్నాయి.

**షుగర్ ఫ్రీ డ్రై ఫ్రూట్స్ జాబితా**

డ్రై ఫ్రూట్స్, పేరు చెప్పినట్లు, చాలా ఎక్కువ పోషక ప్రయోజనాలను కలిగి ఉన్న పండ్ల యొక్క నిర్జలీకరణ రూపాలు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఇవి సరిపోతాయి. మధుమేహాన్ని నియంత్రించడంలో మరియు నిర్వహించడంలో సహాయపడే అత్యంత సాధారణ షుగర్ ఫ్రీ డ్రై ఫ్రూట్స్ జాబితా క్రింద ఇవ్వబడింది:

1. **వాల్నట్ :** అనవసరమైన ఆహారాన్ని తినకుండా ఉండటానికి మరియు బరువు తగ్గడాన్ని నిర్వహించడానికి సహాయపడండి. అలాగే, ఆల్ఫా-లిపోయిక్ యాసిడ్ వాపును తగ్గించడానికి మరియు మధుమేహాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది.

2. **బాదం:** జీర్ణవ్యవస్థ మరియు రక్తపోటు స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

3. **పిస్తాపప్పులు :** అధిక శక్తి గల సూపర్‌ఫుడ్, పిస్తాలను రెండు భోజనాల మధ్య చిరుతిండిగా ఉపయోగించవచ్చు.

4. **బెర్రీలు:** కొవ్వు లేని పెరుగుతో కలిపినప్పుడు, ఇవి డయాబెటిక్ రోగులకు గొప్ప డెజర్ట్ ఎంపిక.

5. **ఆప్రికాట్లు:** కృత్రిమ చక్కెర లేకుండా ఆహారాలకు రుచులను జోడించడానికి ఉపయోగపడుతుంది.

# ఈ డ్రింక్ తో 3 వారాల్లో అధిక బరువుకు చెక్



హెల్తీ లైఫ్ కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటారు. హెల్తీ లైఫ్ కావాలంటే బరువుపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. దాంతోపాటు శరీరం ఎప్పటికప్పుడు డీటాక్స్ అవుతుండాలి. మార్కెట్‌లో చాలా రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నా అన్నింట్లోనూ దుష్పరిణామాల ముప్పు వెంటాడుతుంది. అందుకే సహజసిద్ధమైన కొన్ని చిట్కాలతో ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

స్థూలకాయం సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు ప్రకృతిలో చాలా రకాల పదార్ధాలున్నాయి. ఇందులో ముఖ్యమైనది తెల్ల ఆనపకాయ. సాధారణంగా తెల్ల ఆనపకాయను ఎప్పుడూ చూసి ఉండరు. ఇది అన్ని ప్రాంతాల్లో లభించదు కానీ ఆరోగ్యపరంగా చాలా అద్భుతమైంది. తెల్ల ఆనపకాయ జ్యూస్ నిజంగా అద్భుతమైన ఔషదమని చెప్పవచ్చు. ఇది బరువు తగ్గించడంతో పాటు శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. ఆనపకాయంటే ఇష్టపడేవారికి మరీ మంచిది. రుచితో పాటు బరువు తగ్గేందుకు లాభిస్తుంది. అధిక బరువు నియంత్రణ నుంచి మొదలుకుని శరీరాన్ని డీటాక్స్ చేసేంతవరకూ ఆనపకాయ వివిధ రకాలుగా ఉపయోగపడుతుంది.

ఆనపకాయ శరీరానికి ఎనర్జీ కల్గిస్తుంది. తెల్ల ఆనపకాయ జ్యూస్ శరీరానికి ఫ్రెష్‌నెస్, ఎనర్జీ అందిస్తుంది. మీ దినచర్యను అద్భుతంగా తీర్చిదిద్దుతుంది. రోజంతా ఏ విధమైన ఒత్తిడి లేకుండజా ఉంటుంది. తెల్ల ఆనపకాయను నియమిత మోతాదులో రోజూ తీసుకుంటే బరువు తగ్గించవచ్చు. ఇంకా ఆరోగ్యకరమైన ఇతర ప్రయోజనాలు చాలా ఉన్నాయి.

బరువు తగ్గించడమనేది ఇటీవలి కాలంలో ఓ ఛాలెంజ్ అనే చెప్పవచ్చు. ఎందుకంటే కొంతమంది ఎన్నిరకాలుగా ప్రయత్నించినా విఫలమౌతుంటారు. ఈ పరిస్థితుల్లో తెల్ల ఆనపకాయతో ఆశించిన ఫలితాలు పొందవచ్చు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి. పోషక పదార్ధాలు మెండుగా ఉంటాయి. తెల్ల ఆనపకాయ అనేది చర్మానికి చాలా ప్రయోజనకరం. ఇందులో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. మీ చర్మాన్ని సుందరంగా, మెరిసేలా చేస్తుంది. తగిన మోతాదులో రోజూ తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు.

జీర్ణవ్యవస్థను సరి చేసేందుకు తెల్ల ఆనపకాయ బాగా పనిచేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. కడుపులో తలెత్తే గ్యాస్‌ను తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరాన్ని ఎప్పటికప్పుడు డీటాక్స్ చేయడం చాలా అవసరం. ఆధునిక జీవనశైలిలో ఇది తప్పనిసరి. శరీరంలోని వివిధ అంగాల్లో పేరుకునే విష పదార్ధాలను తొలగించడంతో తెల్ల ఆనపకాయ అద్భుతంగా పనిచేస్తుంది.

# శనగపిండి-బీట్ రూట్‌తో ఇలా చేస్తే.. మీ చర్మం మెరవడం ఖాయం



ఉరుకుల పరుగుల జీవితం. అంతా హడావిడి. ట్రాఫిక్ లో ఆఫీసులు, కాలేజీలకు వెళ్లి ఇంటికొచ్చే సరికి ఆ పొల్యూషన్‌లో చర్మంపై మృతకణాలు పేరుకుపోతాయి. అది టాన్‌గా మారి చర్మం నల్ల బడుతుంటుంది. దానిని క్లీన్ చేయించుకునేందుకు బ్యూటీ పార్లర్‌కు వెళ్లాలి.

రెండు-మూడు బీట్ రూట్ లను తీసుకుని వాటి తొక్కలు తీసేసి సన్నగా కోరు తీసుకోవాలి. అలా తరిగిన బీట్ రూట్ ను పూర్తిగా ఎండేంత వరకూ రెండు మూడు రోజులు ఎండలో ఎండబెట్టాలి. తడిలేకుండా పూర్తిగా ఎండిన బీట్ రూట్ పొడిని సాఫ్ట్ గా అయ్యేంత వరకూ చేతితో నలపాలి. ఇప్పుడీ బీట్ రూట్ పొడికి రెండింతలు సమంగా శనగపిండిని తీసుకుని అందులో కలుపుకోవాలి.

దీనిని ఒక గాజు సీసాలో (గాజు సీసానే ఎందుకంటే పురుగు పట్టకుండా ఉంటుంది) భద్రపరచుకోవాలి. ప్రతిరోజు రాత్రి స్నానం చేశాక రెండు మూడు స్పూన్ల ఈ మిశ్రమంలో రోజ్ వాటర్ లేదా మామూలు నీరు కలిపి.. ముఖం, మెడ, చేతులకు పట్టించాలి. అది పూర్తిగా ఆరిపోయాక చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి.

డ్రై స్కిన్ ఉన్నవారు రోజ్ వాటర్ బదులు పాలను వాడటం మంచిది. క్లీన్ చేసిన వెంటనే సబ్బు, బాడీ లోషన్, మాయిశ్చరైజర్ వంటివి వాడకూడదు. లేదంటే స్నానం చేసే ముందే శరీరానికి నలుగులా పెట్టుకోవచ్చు. ఇలా ప్రతిరోజూ చేస్తే మీ చర్మసౌందర్యం పెరగడంతో పాటు... ముఖం కూడా కాంతివంతంగా ఉంటుంది. ముఖం, మెడ, చేతులపై పేరుకున్న టాన్ తొలగిపోతుంది.

## పీజీ విద్యార్థిని ఉద్వేగభరిత స్పీచ్.. సీఎం కళ్లలో ఆనంద భాష్పాలు



జననికి పట్టా ప్రదానం చేస్తున్న సీఎం


కన్నీటిని తుడుచుకుంటున్న రంగస్వామి

చెన్నై: పుదుచ్చేరిలోని వైద్యకళాశాల స్నాతకోత్సవంలో ఓ విద్యార్థిని మాటలకు ముఖ్యమంత్రి రంగస్వామి ఆనంద భాష్పాలు రాల్చారు. కదిర్‌గామంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వ వైద్యకళాశాల, పరిశోధనా సంస్థ 2వ స్నాతకోత్సవం ఆ కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఇందులో యూజీ, పీజీ పూర్తిచేసుకున్న 626 మంది విద్యార్థులకు ముఖ్యమంత్రి రంగస్వామి పట్టాల ప్రదానోత్సవాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు అందుకున్నవారిలో సభాపతి సెల్వం కుమార్తె డాక్టర్ జనని కూడా ఉన్నారు.

కార్యక్రమంలో పీజీ విద్యార్థిని మణిమొళి మాట్లాడుతూ తన కుటుంబంలో పుట్టిన నలుగురిలో ముగ్గురు ఆడపిల్లలని, ఆ ముగ్గురూ ప్రభుత్వ వైద్యకళాశాలలో చదివి వైద్యులైనట్లు తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి రంగస్వామి కారణమంటూ ఉద్వేగపూరితంగా మాట్లాడుతూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. దానిని విన్న వెంటనే రంగస్వామి కళ్ల వెంట ఆనంద భాష్పాలు కార్యక్రమంలో సభాపతి సెల్వం, ప్రభుత్వ విప్ అరుముగం, ఎమ్మెల్యే రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదు

### తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ తీర్పు ఇచ్చింది. 2018 ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అప్పటి ప్రత్యర్థి జలగం వెంకట్రావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ప్రస్తుత ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావును ప్రకటించింది.

2018లో జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున వనమా వెంకటేశ్వరరావు, తెరాస (ప్రస్తుతం భారాస) తరఫున జలగం వెంకట్రావు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేశారు. ఆ ఎన్నికల్లో వనమా విజయం సాధించారు. ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ 2019లో జలగం వెంకట్రావు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారంటూ పిటిషన్ దాఖలు చేశారు. వనమాను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. సుదీర్ఘ విచారణ అనంతరం జలగం వెంకట్రావు వాదనలతో ఏకీభవించిన ఉన్నత న్యాయస్థానం వనమా ఎన్నిక చెల్లదంటూ నేడు తీర్పు వెలువరించింది. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చారంటూ ఆయనకు రూ.5లక్షల జరిమానాను విధించింది.

ఎన్నికల అనంతరం వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌ను వీడి భారాసలో చేరారు. ప్రస్తుతం జలగం వెంకట్రావు కూడా అదే పార్టీలో కొనసాగుతున్నారు.

## ఆహారం కోసం భవనంపై నుంచి దూకిన బాలిక

వాషింగ్టన్: ఆహారం కోసం ఎనిమిదేళ్ల బాలిక మొదటి అంతస్తు నుంచి దూకింది. తల్లిదండ్రులు ఆమెకు కొన్ని రోజులుగా ఆహారం ఇవ్వకపోవడమే ఇందుకు కారణం. అమెరికాలోని వెస్ట్ వర్జీనియాలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ర్యాన్ కీత్ హర్ట్‌మన్, ఎలియో ఎమ్ దంపతులు ఆర్నాల్డ్స్‌బర్గ్లో నివాసం ఉంటున్నారు. వీరికి నలుగురు పిల్లలు. తమ ఎనిమిదేళ్ల కుమార్తెకు చాలా రోజులుగా ఆహారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారు. బాలికను బయటకు రాకుండా ఇంట్లోనే నిర్బంధించారు. ఆకలికి తట్టుకోలేని చిన్నారి టెడ్డీబేర్ సాయంతో మొదటి అంతస్తు నుంచి కిందకు దూకింది. దగ్గర్లో ఉన్న దుకాణాల వద్దకు వెళ్లి ఆహారాన్ని అడిగింది. అందులో ఉన్న ఒక ఉద్యోగి పాప పరిస్థితిని గమనించి ఆహార పదార్థాలు అందించాడు. అనుమానంతో ఆమెను ప్రశ్నించగా ఆమె తన తల్లిదండ్రుల గురించి వివరించింది. విషయం తెలుసుకున్న ఉద్యోగి అధికారులకు సమాచారం అందించాడు.

"నేను చాలా రోజులుగా ఆకలితో ఉన్నాను. అమ్మ, నాన్న నన్ను సరిగా చూసుకోవడం లేదు. ఇంట్లో నుంచి బయటకు రానివ్వడం లేదు. నన్ను శిక్షించేవారు. అందుకే పై నుంచి దూకాను. మూడు రోజుల క్రితం ఒక బర్గర్ మాత్రమే తిన్నాను" అని బాలిక తెలిపింది. వారి ఇంటిని అధికారులు సోదా చేశారు. ఇంట్లో ఆహారం ఉన్నా పెట్టడం లేదని తేలింది. వారి నుంచి మాదక ద్రవ్యాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. దీంతో బాలిక తల్లిదండ్రులను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

## పంచకర్లను మర్యాదపూర్వకంగా కలిసిన పరవాడ జనసైనికులు



పరవాడ, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును పరవాడ మండలం పరవాడ, వెన్నెలపాలెం, తానం గ్రామాలకు చెందిన జనసైనికులు, పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీలో తాను చేరినప్పటి నుండి పెందుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి జనసైనికులు వందలాదిగా వచ్చి తనను కలవడం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం అనిపిస్తుందని అన్నారు. తాను జనసేన పార్టీలో చేరిన రోజు నుండి ఒక జన సైనికుడిగా మారిపోయానని భవిష్యత్తులో పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి జన సైనికుడు, వీర మహిళ శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం గొన్న రమాదేవి మాట్లాడుతూ గ్రామ గ్రామాన జనసేన కార్యకర్తలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు వారిని నడిపించే నాయకుడు లేక అయోమయ స్థితిలో ఉండిపోయారని ఇప్పుడు పంచకర్ల రమేష్ బాబు చేరికతో జనసేన పార్టీ శ్రేణులలో ఒక కొత్త ఉత్సాహం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా జనసైనికులను ఆయనకు పరిచయం చేశారు.

## డైట్ లో 'అమెజాన్ వెబ్ సర్వీసెస్' పై వర్క్‌షాపు ప్రారంభం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి విద్యా సంస్థలలోని దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ వర్క్షాపు ప్రారంభమైంది. ఈ వర్క్షాపు వారం రోజులపాటు జరుగుతుందని సి ఎస్ ఈ విభాగాధిపతి డాక్టర్ కే. సుజాత తెలియజేసారు.

ఈ సందర్భంగా స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ వేంకటేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా వారిలోని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని కోరారు.

సి ఎస్ ఈ విభాగాధిపతి డాక్టర్ కే. సుజాత మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా వారిలోని సామర్థ్యాన్ని మరింత పెంచుకొని అత్యుత్తమ ప్యాకేజీలతో మల్టీ నేషనల్ కంపెనీస్ సంస్థలలో స్థానం సంపాదించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ వర్క్‌షాప్ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అస్సొసియేటివ్ డీన్ ఏ. కృష్ణనాగ్, డీన్ అఫ్ అకాడెమిక్స్ డాక్టర్ పార్వతి, సి ఎస్ ఈ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు పాల్గొన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా వారి పాఠ్యాంశాలకు మించి విజ్ఞానాన్ని పొందుతున్నామని హర్షం వ్యక్తం చేసారు. ఇందుకు ప్రోత్సహించిన దాడి ఇన్స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్‌ని అభినందించారు. ఈ వర్క్ షాప్‌కి రిసోర్స్ పర్సన్స్ గా, వి. అనిల్ మరియు జే. లోవ బాబుని కళాశాల ప్రిన్సిపాల్ దుశ్శాలువాతో సన్మానించారు.

## జాతీయ విద్యావిధానంపై సమీక్ష సమావేశం

తిరుపతి, (విశాఖ సమాచారమ్): సమావేశంలో పాల్గొన్న ఐఐటి తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ, ఐజర్ డైరెక్టర్, ఎస్వీ యూనివర్సిటీ విసి రాజారెడ్డి శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ విసి భారతి, సంస్కృత యూనివర్సిటి , కేంద్రీయ విద్యాలయం డిప్యూటీ కమిషనర్ మంజునాథ్ ఎన్.ఈ.పి 2020 అమలుపై ప్రగతి మైదానం ఢిల్లీలో సమావేశం నిర్వహిస్తున్నారు.

భారతీయ విద్యావిధానంలో పలు మార్పులు, విద్యా రంగంలో మార్పులకు శ్రీకారం..డిజిటల్ లెర్నింగ్ విధానం, ఆన్ లైన్ కోర్సులు, పరిశ్రమల, వివిధ సంస్థలకు అనుగుణంగా రూపకల్పన, కొత్త విధానంలో విధి విధానాలు, ఒకేసారి రెండు కోర్సులు నేర్చుకునే అవకాశం. విద్యా సంవత్సరం మధ్యలో నిలిచిపోయినా, కోర్సుకు సంబంధిన కోర్సు వరకు సర్టిఫికెట్ అందజేసే విధానం శ్రీకారం. విద్యా సంవత్సరంలో డిస్ కంటిన్యూ చేసినా..మళ్ళీ మొదలు పెట్టే అవకాశం. ఎస్వీయూ, ఎస్వీఎంయూ, సంస్కృత విశ్వవిద్యాలయం, ఐఐటీ, ఐజర్ ఒక వేదికపై విద్యార్థులకు అవకాశం కల్పిస్తాం.

జాతీయ విద్యా విధానం కె.వి స్కూల్స్ ఇప్పటికే అమలు చేస్తున్నాం. 5о3о3о4 విద్యా విధానం అమలుకు శ్రీకారం. బాలవాటిక ఎ.పి.ఎస్.ఎ.డి, తెలంగాణలో గోల్కొండలో అమలు చేస్తున్నాం. మరో 18 స్కూల్స్ బాల వాటిక అమలు చేస్తాం. ప్రతి విద్యార్థికి ఫౌండేషన్ లెర్నింగ్ అనేది చాలా ముఖ్యమైంది. ఏపిలో విద్యా వ్యవస్థలో సీఎం జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆలోచన విధానాలకు ఎన్.ఈ.పి -2020 దగ్గర ఉంది. ప్రస్తుత విద్యా విధానంలో సమూలంగా మార్పులు రావాలి.

## శ్రీకాకుళం జిల్లాలో పడవ బోల్తా

### - ఒకరి మృతి



సోంపేట: సముద్రంలో వేటకు వెళ్లిన పడవ బోల్తా పడటంతో ఒకరు మృతిచెందారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం ఇసకలపాలెంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం వేకువజామున 4 గంటలకు ఇసకలపాలేనికి చెందిన ఐదుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు.

ఈ క్రమంలో పడవ బోల్తా పడటంతో గంట జనార్దన (40) సముద్రంలో పడి మృతిచెందగా, బైపల్లి తులసయ్య గల్లంతయ్యారు. మరో ముగ్గురు సురక్షితంగా ఒడ్డుకు చేరారు. జనార్దనను కాపాడేందుకు తోటి మత్స్యకారులు ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. గల్లంతైన తులసయ్య కూడా సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. ఆయన మరో పడవను ఆశ్రయించి ఒడ్డుకు చేరినట్లు తెలుస్తోంది. గంట జనార్దన మృతితో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## జీవీఎంసీ సమావేశంలో సమస్యలపై గళమెత్తిన కార్పొరేటర్ నీలిమ భాస్కర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తాడి గ్రామం తరలించే విషయంలో మన వంతుగా మేయర్ , కమిషనర్ పూర్తి సహాయ సహకారాలు అందించాలని జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ కోరారు. తరలించబోయే తాడి గ్రామంలో ఇంటి పన్నులు యూజర్ చార్జీలు వసూలు చేయరాదని కోరారు. తాడి గ్రామంలో కాలుష్యం కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని జీవీఎంసీ ఒక పరిష్కారం మార్గాన్ని చూపాలని ఆమె అన్నారు.

కుక్కల బెడద నుండి అనకాపల్లి ప్రజలను కాపాడాలి. అవసరమైతే జీవీఎంసీ వారు కొంత స్థలాన్ని కేటాయించి ఆ స్థలంలో వాటికి కావలసిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

అనకాపల్లి జోనల్ ఆఫీస్‌లో అన్ని విభాగాలకు సంబంధించిన అధికారులు పూర్తిస్థాయిలో లేకపోవడం వలన ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమస్యలు వినేవాళ్లు లేనందున తమ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అనకాపల్లి జోన్‌కి పనిష్మెంట్ మీద పంపే వారిని కాకుండా శ్రద్ధగా పనిచేసేవారిని పంపించవలసిందిగా కోరుకుంటున్నాం అన్నారు. శానిటేషన్ విభాగంలో తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల ప్రతిరోజు పారిశుధ్య విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలన్నారు.

మరీ ముఖ్యంగా మలేరియా డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది జోన్ మొత్తానికి ముగ్గురు మాత్రమే ఉన్నారు. రెండు వార్డులకి ఒక్కొక్కరు పని చేస్తున్నారు. సిబ్బంది చాలక ఫాగింగ్, హ్యాండ్ స్ప్రేయింగ్ సక్రమంగా జరగడం లేదన్నారు.

మలేరియా నివారణ కోసం మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బందిని ప్రతి వార్డ్‌కి పది మందిని ఏర్పాటు చేయాలని కోరారు. కౌన్సిల్ మీటింగులో కార్పొరేటర్ నీలిమ భాస్కర్ తనదైన శైలిలో సమస్యలను మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.

## ఆర్‌ఎస్‌ఎస్ దుష్ప్రచార ఫలితమే మణిపూర్ చిచ్చు

మణిపూర్‌లో సంఘ్ పరివార్ ఏమి విత్తుతుందో అదే పంట వస్తోంది. ఇక్కడ, ఆర్‌ఎస్‌ఎస్ మద్దతు గల సంస్థలు ద్వేషపూరిత ప్రచారంలో విస్తృతంగా ఉపయోగించే రెండు అంశాలు కొండ ప్రాంతంలో గసగసాల సాగు, అటవీ నిర్మూలన. ఈ రెండు సమస్యలకు కుకీలే కారణమని కొన్నాళ్ళుగా మెయితీల మెదళ్లలోకి ఆర్‌ఎస్‌ఎస్ బలంగా ఎక్కించింది. ఇందుకోసం ఆన్‌లైన్ మీడియాను పెద్దయెత్తున దుర్వినియోగపరిచింది. అన్నదమ్ముల్లాంటి కుకీ, మెయితీల మధ్య చిచ్చుకు దీన్నే ఆయుధంగా చేసుకుంది. మణిపూర్ హైకోర్టు మెయితీలకు షెడ్యూల్డ్ తెగ హోదాను ఇవ్వడాన్ని పరిగణలోకి తీసుకున్న తరువాత, రాష్ట్రంలో చెలరేగిన అల్లర్లు దాదాపు 82 రోజులుగా రగులుతున్నాయి.

మణిపూర్‌లోని పర్వత ప్రాంతంలో 15,000 ఎకరాలకు పైగా గసగసాలు పండిస్తున్నమాట నిజమే. దీనిని కుకీ రైతులే కాదు ఇతరులు కూడా పండిస్తారు. ఇదే వారి ప్రధాన ఆదాయ వనరు. డ్రగ్స్ మాఫియాతో గసగసాల సాగుకు ముడిపెట్టి ప్రచారం చేయడం దారుణం. గసగసాలు తినదగినవి. దీని పూలను డ్రగ్స్ తయారీకి వాడతారు. డ్రగ్స్ మాఫియా మెయితీ వర్గానికి చెందిన రాజకీయ నాయకులు, వ్యాపారుల చెప్పుచేతుల్లోనే ఉంది. అటవీ సంపద కొల్లగొట్టడంలోనూ మెయితీలే ముందుంటారు. నరికిన చెట్లను మెయితీ అధినేతలు కొనుగోలు చేస్తారు. కుకీలు దీని నుంచి చిన్న మొత్తాన్ని పొందుతారు. ఈ అడవిని మెయితీ వ్యాపారులు స్వాధీనం చేసుకోవాలని కుట్ర పన్నుతున్నారు. మాఫియా గ్రూపులను అణిచివేసేందుకు చర్యలు తీసుకోకపోగా, కుకీ వ్యతిరేక ప్రచారానికి సంఘ్ పరివార్, బిజెపి ప్రభుత్వం నాయకత్వం వహిస్తున్నాయి. మరోవైపు దశాబ్దాలుగా నివాసముంటున్న కుకీలు మయన్మార్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వాళ్లగా చిత్రీకరిస్తూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఈ విషపూరిత వాతావరణమే మణిపూర్ తగలబడడానికి ప్రధాన హేతువు. ఇప్పుడు లోయలో కుకీలు, పర్వత ప్రాంతాల్లో మెయితీలు నివసించడం అసాధ్యం. ఇంతగా మతపరమైన దాడులు జరిగాయి. కుకీలు ఎక్కువగా క్రైస్తవులు కావడంతో సంఘ్ పరివార్ కుకీ వ్యతిరేక ప్రచారం ముసుగులో క్రైస్తవ వ్యతిరేకతను చాటగలిగింది. లోయలోని మెయితీ క్రైస్తవులకు చెందిన 276 చర్చిలను కూల్చివేయడమే ఇందుకు నిదర్శనం. ఈ చర్చిలు సాధారణంగా తాత్కాలిక నిర్మాణాలు. వీటితోపాటు బాగా కట్టిన 25 చర్చిలు కూడా ధ్వంసమయ్యాయి.

మణిపూర్ ఘర్షణల్లో బిజెపి రహస్యంగా, బహిరంగంగా మద్దతిచ్చే ఉగ్రవాద సంస్థలైన అరంబై తెంగోల్, మెయితీ లీపున్ ఒకవైపు, కుకీ సాయుధ గ్రూపులు మరోవైపు ఉన్నాయి. మెయితీ దుండగులు యథేచ్ఛగా చెలరేగు తుండగా రాష్ట్ర పోలీసులు మౌన ప్రేక్షకుల్లా ఉండిపోయారు. పోలీసు ఆయుధాల నుంచి నాలుగు వేలకుపైగా తుపాకులు ఎలా మాయమయ్యాయన్న ప్రశ్నకు సమాధానం లేదు. అదే సమయంలో, ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ కూడా నలబై కుకీ ఉగ్రవాదులను చంపామని పేర్కొన్నారు. 2017 మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాత్రం కుకీ తిరుగుబాటు సంస్థలతో రహస్య చర్చలు జరిపారు.

హింసాకాండలో వంద మందికి పైగా మరణించినట్లు అధికారికంగా ధ్రువీకరించిప్పటికీ, వివిధ ఏజెన్సీలు సుమారు 200 దాకా మరణాలు సంభవించినట్లు సూచిస్తున్నాయి. వెయ్యి మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఐదు వేలకు పైగా ఇళ్లు దగ్ధమయ్యాయి. దాదాపు రెండు వందల గ్రామాలు అగ్నికి ఆహుతయ్యాయి. 60,000 మంది శరణార్థులుగా మారారు. మూడు, నాలుగు అంతస్తుల ఇళ్లు నేలమట్టమయ్యాయి. రాష్ట్రంలోని సీనియర్ నేతలకు కూడా భద్రత లేదు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వోద్యోగుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయి. మాజీ సైనికుని భార్యతో సహా మరో ఇద్దరిని వివస్త్రలను చేసి ఊరేగించారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయి.



స్వాతంత్ర్య సమరయోధుని భార్యను సజీవ దహనం చేశారు. హత్యకు గురైన కుకీల మృతదేహాలు ఇంఫాల్‌కు కూడా చేరుకోలేక మార్చురీలో కుప్పలుగా పోసి ఉన్నాయి. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి, మణిపూర్ లోక్‌సభ సభ్యుడు రాజ్‌కుమార్ రంజన్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో పరిస్థితిపై మాజీ ఆర్మీ స్టాఫ్ విపి మాలిక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జనరల్ నిశికాంత సింగ్ దీనస్థితిని ట్విట్టర్‌లో పంచుకున్నారు. మణిపూర్ పరిస్థితి లెబనాన్ పరిస్థితిని పోలి ఉందని, పాలన లేని భూమిగా మారిందని ట్వీట్ చేశారు. 40 ఏళ్లుగా సైన్యంలో పనిచేసిన ఓ అధికారి స్పందన ఇది. మణిపూర్ పరిస్థితి పొరుగు రాష్ట్రాల్లోనూ ప్రతిబింబిస్తోంది. మణిపూర్‌లో మైనారిటీలపై వేధింపులను అంతం చేసేందుకు మిజోరాంకు చెందిన మెయితీలు జోక్యం చేసుకోవాలని మిజోరం విద్యార్థుల ప్రజావేదిక ఎంఎస్‌డిపి డిమాండ్ చేసింది. మిజోరాంలో మెయితీలు క్షేమంగా ఉండగా, మణిపూర్‌లో తమ సోదరులు పడుతున్న కష్టాలను చూడనట్లు నటించలేరని, మణిపూర్ సమస్యను సత్వరమే పరిష్కరించకుంటే భవిష్యత్తు దుర్భరంగా మారుతుందని ఎంఎస్‌డిపి ప్రకటించింది. ఈశాన్య రాష్ట్రాల్లో నెలకొన్న అశాంతి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల విద్వేష భావజాల ప్రభావమే అని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## మాజీ సర్పంచ్ విగ్రహ ఆవిష్కరణ

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం గుమ్మల పాడు గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్గీయ కాలింగ శివయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గ్రామస్తులు అందరూ పార్టీలు అతీతం గా విగ్రహం ఏర్పాటు చేశారు.విగ్రహం శిల్పి రాజు ని గ్రామస్థులు, ఆయా నాయకులు ఘనంగా సత్కరించారు. కళింగ తాతిలు, గ్రామస్తులు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. సభ అధ్యక్షులు గా రాజన కొండ నాయుడు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమం కీ మాజీ శాసన సభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు, బత్తుల తాతయ్య బాబు హాజరై విగ్రహం ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కీ అన్ని పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. అలాగె కళింగ శివయ్య కుటుంబ సభ్యులు కీ పార్టీ ఎల్ల వేళలా తోడు ఉంటుందని తెలుగు దేశం పార్టీ నాయకులు తెలిపారు

## మరుపాకలో జగనన్న సురక్ష కార్యక్రమం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మరుపాక గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి చోడవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుపాక గ్రామం లో ఇప్పటివరకు తూర్పు కాపుకు సంబంధించి 308 సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగిందని అదే విధంగా వివిధ రకాల సంబంధించినటువంటి సర్టిఫికెట్లు కూడా మంజూరు చేసామన్నారు.పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ పాలన నేరుగా ప్రజలు కు అందుతుందన్నారు.ప్రజలంతా ఈ కార్యక్రమం ని ఉపయోగించు కోవాలని ధర్మ శ్రీ ప్రజలన్ని కోరారు.ఈ కార్యక్రమకీ స్థానిక సర్పంచ్ పండూరి లావణ్య అధ్యక్షతన వహించారు. ఉప సర్పంచ్ పండూరు సత్తిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కలెక్టర్ నమోదు అయిన అర్జీలు సకాలంలో పరిష్కరించాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రతి మంగళ వారం నిర్వహిస్తున్న డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదు అయిన అర్జీలను సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

కాకినాడ కలెక్టరు కార్యాలయంలో మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా..డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 13 మంది.. విద్య, ఉపాధి, భూ సర్వే, భూ సమస్యలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి లైట్లు, గ్రామాల్లో లేఅవుట్ క్రమబద్ధీకరణ వంటి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టరుకు నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తునమన్నారు. ఫోన్ ద్వారా తెలియజేసిన 13 మంది వ్యక్తుల సమస్యల పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని అధికారులు వెంటనే స్పందించి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదైన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 7.27 కోట్లతో ఉద్యాన పంట సేకరణ, శీతల గిడ్డంగులు నిర్మాణం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో రూ 3.20 కోట్ల తో ఇప్పటివరకు 18 ఉద్యాన పంట సేకరణ కేంద్రాలు 4 శీతల గిడ్డంగులు నిర్మించినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ముఖ్యమంత్రికి తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్యాన ఉత్పత్తుల సేకరణ కేంద్రాలు, శీతల గిడ్డంగులను రైతులకు అంకితం చేసే కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రితో ఆయన మాట్లాడుతూ రూ. 7 కోట్ల 27 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో జిల్లాకు 36 పంట సేకరణ కేంద్రాలు 15 శీతల గిడ్డంగుల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. సేకరణ కేంద్రాల ద్వారా పండ్లు కూరగాయలు ఇతర ఉత్పత్తులను శు భ్రపరిచి నిల్వ చేసుకు%ఎ%నే సౌకర్యం కలిగిందన్నారు. రైతుల ఉత్పత్తులను భద్రపరచుకునేందుకు శీతల గిడ్డంగులు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి అన్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన శీతల గిడ్డంగులు, సేకరణ కేంద్రాల వలన రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. ముఖ్యంగా చోడవరం, పెందుర్తి నియోజకవర్గాల రైతులకు మద్దతు ధరకు మించి అమ్ముకునేందుకు అవకాశం వచ్చిందన్నారు. చోడవరంలో కూడా గోల్డు, కోల్డ్ స్టోరేజ్ లు మంజూరు చేయాలని కోరారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ కేంద్రాల ద్వారా రైతులు ఎంతో లాభపడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్పర్సన్ జె.సుభద్ర, వైస్ జెడ్ పిపి బి వరాహ సత్యవతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ రావు, అమృత ఫల రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ అప్పలనాయుడు సీఈవో కే. మౌక్తిక తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏంటి

### పార్లమెంట్ లో ప్రశ్నించిన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఫుడ్ ప్రాసెసింగ్ సౌకర్యాల కొరత కారణంగా రైతులు పండించిన ఉత్పత్తులు ఎటువంటి విలువ జోడింపు లేకుండా విక్రయించడం వల్ల చాలా మంది రైతులు తమ ఉత్పత్తులపై లాభాలను కోల్పోతారని ప్రభుత్వానికి తెలియదా తెలిసినట్లుయితే దానిని పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు 2 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ రకాల పండ్ల తోటలు ఉన్నాయి ఈ ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడం వలన ప్రాసెస్ చేసిన పండ్లు మరియు కూరగాయల వస్తువుల డిమాండ్‌కు గణనీయంగా దోహదపడగలదని ప్రభుత్వం స్థానిక స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించాలని యోచిస్తోందా అలా అయితే, దాని వివరాలు మరియు కాకపోతే, దానికి కారణాలు ఏమిటి అని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రశ్నించగా అందుకు సమాధానంగా కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖా సహాయ మంత్రి శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్ సమాధానం ఇస్తూ వ్యవసాయ ఉత్పత్తుల విలువ జోడింపు మరియు ప్రాసెసింగ్‌ని నిర్ధారించడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ దాని కేంద్ర ప్రభుత్వ పథకం అయిన ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన ద్వారా సంబంధిత మౌలిక సదుపాయాల ఏర్పాటు విస్తరణ ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశవ్యాప్తంగా అమలులో ఉందని అన్నారు.

ఈ పథకం కింద ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన, విస్తరణ కోసం పారిశ్రామికవేత్తలకు గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ రూపంలో క్రెడిట్ లింక్డ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ (క్యాపిటల్ సబ్సిడీ) అందిస్తుందన్నారు. ఈ పథకం కింద పండ్లు మరియు కూరగాయలతో సహా మొత్తం 11 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఆంధ్రప్రదేశ్‌లో ఆమోదించబడ్డాయని తెలియజేసారు.

ప్రధాన మంత్రి అధికరీకరణ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం ద్వారా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు, అప్‌గ్రేడేషన్ కోసం మంత్రిత్వ శాఖ ఆర్థిక, సాంకేతిక మరియు వ్యాపార సహాయాన్ని కూడా అందిస్తుందని ఈ పథకం కింద, ఆంధ్రప్రదేశ్‌లో సహాయం కోసం మొత్తం 3512 మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఆమోదించబడ్డాయని మరో ప్రశ్నకు సమాధానంగా తెలియజేసారు.

ఈ పథకం అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ బ్రాండ్‌ల ఆహార ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడిందని ఈ పథకం 2021-22 నుండి 2026-27 వరకు ఆరు సంవత్సరాల వ్యవధిలో రూ. 10,900 కోట్లు. ఇప్పటివరకు, ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రాజెక్టులలో మొత్తం 1387.03 కోట్ల పెట్టుబడి పెట్టబడిందని తెలియజేసారు.

# ప్రతి పంచాయతీస్వచ్ఛ సర్వేక్షణ సర్వేలో పాల్గొనాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాను స్వచ్ఛ సర్వేక్షణ్ -2023లో అద్భుతమైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని జిల్లా ఇంఛార్జి మినిస్టర్ రాజన్న దొర తెలిపారు.

అసెంబ్లీ కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ గోడ పత్రికను జిల్లా ఇంఛార్జి మినిస్టర్, ఉప ముఖ్యమంత్రి వర్యులు రాజన్న దొర, పారిశ్రామిక మంత్రి అమర్నాథ్ , పాయకరావుపేట నియోజక వర్గ సభ్యులు బాబురావు , జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి విడుదల చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రపంచంలోనే అతిపెద్ద పట్టణ పారిశుధ్య, పరిశుభ్రత సర్వే అని, 2022లో పట్టణాల్లో మాత్రమే నిర్వహించడం జరిగేదని, 2023లో గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహించడం జరుగుచున్నదన్నారు. పట్టణాలు, నగరాలు, గ్రామాలు మధ్య ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో, పౌరులకు వారి సేవలు మెరుగుపరచడానికి, పరిశుభ్రమైన నగరాలను రూపొందించడంలో ఇది కీలకమైనది అన్నారు. ప్రతి పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో పాల్గొనాలని జిల్లా ఇంఛార్జి మినిస్టర్ తెలిపారు.

**బహిరంగ మలవిసర్జన వద్దు**

మరుగుదొడ్డిలో కాకుండా బహిరంగ వాతావరణంలో మలవిసర్జన చేయడం మానుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన అనేక వ్యాధులకు, అంటు రోగాలకు గురి అవుతారని పేర్కొన్నారు. బహిరంగ మలవిసర్జన రహితంపై ప్రజలకు అవగాహనా కల్పించాలని తెలిపారు .ఘన వ్యర్థాల నిర్వహణ, మల వ్యర్థాల నిర్వహణ, మలిన వ్యర్థాల నీటి నిర్వహణ, ప్రజలకు అవగహన, నైపుణ్యత పెంపు పై దృష్టి సారించి సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగు వేద్దామని, మన గ్రామాన్ని, జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చుకుందామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామిక మరియు ఐటీ శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ, CEO, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డిపిఆర్వి జిల్లా కోఆర్డినేటర్ ఈ ఈ అర్డబ్ల్యూఎస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కౌన్సిల్ లో గళం విప్పిన ఎమ్మెల్యే గణబాబు



గాజువాక, (విశాఖ సమాచారమ్): పశ్చిమ నియోజక వర్గ పరిధిలో కొనసాగుతున్న, దీర్ఘకాలిక పెండింగ్ పనులపై జీవీఎంసీ దృష్టి సారించాలని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు కోరారు. లికేంద్ర సంస్థలైన పోర్టు, రైల్వే విభాగాల నుంచి అభివృద్ధి పనులకు సంబంధించి సహకారం కోసం జీవీఎంసీ చొరవ తీసుకోవాలని కేంద్ర సంస్థల నుంచి కామన్ ఫండ్ నిధులు రప్పించడానికి జీవీఎంసీలో ఒక కమిటీ వేయాలని సూచించారు.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయిలి తగిన చర్యలు తీసుకోవాలి.

మర్రిపాలెం స్టేషన్ లో ప్లాట్ ఫారం విస్తరించిన నేపథ్యంలో 57 వార్డ్ జీవీఎంసీ చేపట్టాల్సిన పను లో శ్యాంనగర్ స్టేషన్ మధ్యలో ఉన్న ప్రధాన గడ్డ నిర్మించాల్సి నా అవసరం ఉంది అన్నారు.

గోపాలపట్నం, బుచ్చిరాజుపాలెం, ఎన్ఏడీ కొత్తరోడ్డు, ఓల్డ్ కరాస, న్యూ కరాస శ్యామనగర్ కాలనీ, కంచరపాలెం వెనుక భాగం వరకు రైల్వే ట్రాక్ మరియు ఇళ్ళ మధ్యన పారుతున్నటువంటి గడ్డ పూడిక తీయలేని పరిస్థితి, ఈ మురుగు నీటి వల్ల విష జ్వరాలు ప్రభారిలె పరిస్థితి ఉందని.

అలాగే ఈ గడ్డ స్థలం రైల్వే మరియు పోర్టు స్థలానికి సంబంధించింది కాబట్టి వారితో కలిసి ఉమ్మడిగా %+ఎవీజ% అధికారులు పర్యావేక్షించి, ఓ కొత్త డ్రెయిన్ కట్టాలని దానివల్ల వర్షపు నీరు కూడా రాబోయే రోజుల్లో ఇబ్బంది ఉండదని తెలియజేశారు.

అదే విధంగా వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల (డేంగి) విజృంభణ నేపథ్యంలో ప్రధాన వైద్యాధికారి (CMO) తమ ప్రాంతాల్లో పర్యటించి చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రధాన రోడ్లతో పాటు పలు ప్రాంతాల్లో దయనీయ పరిస్థితులు ఉన్నాయన్నారు. 56 వార్డ్ లో వర్షాల సమయంలో చాలా చోట్ల మోకాల్లోతు నీటిలో వెళ్లాల్సి వస్తోందన్నారు. చాకలి గెడ్డ ప్రాంతంలో టిడ్కో ఇళ్ల వద్ద పరిస్థితి మరింత దారుణంగా అందన్నారు. ముఖ్య0గా పోర్టు, రైల్వే వంటి సంస్థలతో సంప్రదింపులు జరిపి, జీవీఎంసీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కమిటీలు వచ్చే సమయంలో నగరం అందంగా కనిపించేలా ఉండాలంటే తమ ప్రాంతాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే.. కమిషనర్, మేయర్ లను ఈ సందర్భంగా కోరారు.

# గాజువాకలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు బంద్'



గాజువాక, (విశాఖ సమాచారమ్): విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏ. ఐ.ఎస్.ఎఫ్ , టి.ఎన్.ఎస్.ఎఫ్ , విద్యార్థి సంఘాల రాష్ట్ర వ్యాప్త పిలుపు లో భాగంగా మంగళవారం గాజువాక ప్రాంతం లోని పాఠశాల , కళాశాలలు బంద్ లో స్వచ్ఛందంగా మూసి వేయబడ్డాయి. విశాఖ జిల్లా ఏఐఎస్ఎఫ్ సెక్రెటరీ యు. నాగరాజు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. అచ్చుత్ రావు ఆధ్వర్యంలో గాజువాకలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాల బంద్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని మెసేజ్లు కాస్మెటిక్ చార్జీలు పెంచాలని జీవో నెంబర్ 77 రద్దుచేసి విద్యార్థులకు స్కాలర్ షిప్ అమలు చేయాలని ఇంటర్మీడియట్ విద్యార్థులు పాఠ్య పుస్తకాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకాంత్ ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు శేఖర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## జార్జి క్లబ్ లో ఈనెల 30న జిల్లాస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాస్థాయిలో బాడీ బిల్డింగ్ పోటీలను ఈనెల 30 ఆదివారం జార్జ్ క్లబ్ కొణతాల వెంకట నారాయణమ్మ కళా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కేలం చంద్రశేఖర్, కోరిబిల్లి సోమునాయుడు, కోశాధికారి అమ్ములోజు శ్రీను, ముఖ్య సలహాదారులు ఎం.ఎస్.ఎస్ అప్పారావు తెలిపారు. జార్జ్ క్లబ్ జిమ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొంటారన్నారు. బాడీ బిల్డింగ్ జిల్లా అసోసియేషన్, అబ్దుల్ కలాం సేవా సంఘం సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అబ్దుల్ కలాం సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జార్జ్ క్లబ్ అధ్యక్షులు బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు మాస్టారు, కార్యదర్శి మల్ల చంద్రశేఖర్, కోశాధికారి ఆళ్ల శ్రీనివాసరావు లు, క్లబ్ పాలకవర్గం, సభ్యుల సహకారంతో ఈ పోటీలను క్లబ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ బాడీ బిల్డర్ సంతోష్ వేదికపై దేహదారుఢ్య ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. జిల్లా విభజన తర్వాత రెండో ఏడాది ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది గవరపాలెం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో జరిపామన్నారు. 30న జరిగే పోటీలకు డీఎస్పీ సుబ్బరాజు పట్టణ సీఐ మోహన్ రావు విచ్చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఆడారి శ్రీనివాసరావు, ఎల్లపు వెంకట రమణాజి, పెంటకోట సురేష్, బొడ్డేడ. దేవరాజ్, చింతా లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# భోజన పథకం కార్మికులు ధర్నా



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ ఎం ఈ ఓ కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులకు ఐడెంటి కార్డులు యూనిఫారం బడ్జెట్ పెంపుదల వేతనాలు పెంచాలని ఈఎస్ఐ,పీఎఫ్, అమలు చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రతి నెల 5వ తేదీకి బిల్లులు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ప్రభుత్వ ఇవ్వాలని, వంట సామాగ్రి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమరాండం ఎంఈఓ ఆఫీస్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి. మాణిక్యం, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రొంగలి.లక్ష్మి, సిఐటియు నాయకులు సుక్క దేవుడమ్మ, పార్వతి, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై స్పందించని, నరేంద్ర మోడీ గద్దె దిగాలి :సిపిఐ పార్టీ డిమాండ్




పాడేరు, (విశాఖ సమాచారమ్): సిపిఐ పార్టీ పిలుపు మేరకు మణిపూర్ లో జరుగుతున్న రాచకాలపై స్పందించని నరేంద్ర మోడీ గద్దె దిగాలని సిపిఐ పార్టీ నిరసన కార్యక్రమంలో నినాదాలు చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు దీసరీ బిమలమ్మ మాట్లాడుతూ : మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య జరుగుతున్న వివాదంపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా సిగ్గుచేటని స్పందించలేని నరేంద్ర మోడీని గద్దె దిగాలని గత కొంతకాలంగా మణిపూర్ రాష్ట్రంలో అల్లరి మోకలతో రాష్ట్రమంతా అట్టడికి పోతుంటే , గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన కేంద్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటని దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మో సాటి గిరిజనురా ఇలా అయి ఉండి కూడా స్పందించకపోవడం చాలా దుర్మార్గం. ఈ దాడుల వెనుక ఆర్ఎస్ఎస్, బిజెపి నడిపిస్తున్న పరిస్థితి రెండు తెగల మధ్య దాడులకు ఉసిగొల్పుతున్న పరిస్థితి ఉంది దేశంలో మతోన్మాదం పెంచి పోషిస్తున్న బిజెపి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని మణిపూర్ రాష్ట్ర గిరిజనులకు మణి పూర్ రాష్ట్రం కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తారు ఈ కార్యక్రమంలో కూడ రాధాకృష్ణ, అమర్, లక్ష్మణరావు, వై కుమార్ విమల, తదితరులు పాల్గొన్నారు.

# టిపిఎం స్కూల్లో యువక్లబ్ ప్రారంభం



శ్రీకాకుళం: జిల్లాలో పర్యాటక ప్రదేశాలకు బహుళ ప్రచారాన్ని కల్పించి తద్వారా పర్యాటక ప్రదేశాన్ని తీసు కొచ్చెందుకు మరియు పిల్లలు యొక్క నైపుణ్యం, పరిశుభ్రత, వివిధ కార్యక్ర మాలు చేయుటకు యువ పర్యాటక క్లబ్ లు దోహద పడతాయని జిల్లా పర్యా టక అధికారి ఎన్ నారాయణ రావు అన్నారు.

మంగళవారం స్థానిక టిపిఎం స్కూల్ లో యువక్లబ్ ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, పర్యాటక శాఖ కమిషనర్ ఆదేశాల ననుసరించి ఈ యువ క్లబ్బులను ప్రారంభించడం జరుగు తుందన్నారు.

యువ పర్యాటక క్లబ్బుల నుండి నూతన ఆవిష్కరణలు కోరుతున్నాం. మీ సృజనాత్మక శక్తిని ఉపయోగించి ఈ దిగువ అంశాలపై మీ సూచనలు చేయాలన్నారు.

1)యువ టూరిజం క్లబ్బుకు సరికొత్త టేగ్ లైన్ సూచించండి .

2) యువ టూరిజం క్లబ్బులపై కామిక్ (కమిక్) కథా రచన పోటీలు పెట్టండి.

3) యువ టూరిజం క్లబ్బుల సెల్ఫీ చిత్రాల పోటీలు నిర్వహించండి.

4) మీ యువ టూరిజం క్లబ్బు పై డూడిల్ రూపొందించండి. పై అంశాలపై చేపట్టిన చర్యలను జిల్లా టూరిజం అధికారికి వాట్సాప్ ద్వారా 30-7-2023 లోగా తెలపండి. విజేతలకు ప్రోత్సాహకం ఉంటుందన్నారు

ప్రతి ఒక్కరు మన పండగలు, జాతరలు, కళారూపాల పై ప్రస్తుతం యువతకు, భావితరాల వారికి తెలియజేయాలంటే నేటి యువత వాటిపై డాక్యూమెంట్ తీసి అవగాహన పెంపొందించు కోవాలన్నారు. యువ క్లబ్బుల వలన విద్యార్థులకు నైపుణ్యం పెంపొందు తుందన్నారు. యువ క్లబ్ ల ఆవశ్యకత వివరించారు. జిల్లాలో ఉన్న పలు పర్యాటక ప్రాంతాల ప్రముఖ్యత వివరించారు.

అనంతరం డా.గీతా శ్రీకాంత్ ముట్లాడుతు విద్యార్థినీ విద్యార్థులు వేసవి సెలవుల్లో వివిధ పర్యటిక ప్రదేశాలను పర్యటించి విడియోగ్రఫీ చేసి, మరియు ఫోటోలు జతచేసి వాటి చరిత్రను తెలుసుకొని పలువురికి తెలియ జేయాలన్నారు. అంతేకాకుండా జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రదేశాలను గుర్తించి వాటి చరిత్ర ఫోటోలన జతపరిచి ఒక డాక్యూమెంట్ తయారు చేయాలన్నారు.

ఈ కార్యక్రమానికి సహాయ పర్యాటక అధికారి డి. రమేష్, ప్రధానోపా ధ్యాయులు చంద్రశేఖర్, టీచర్ నీరజ, రోటరీ క్లబ్ నెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శిశువులలోని లోపాలను చిన్నపుడే గుర్తించాలి



**విజయనగరం:** బిడ్డలు జన్మించిన నుండి మూడేళ్ళ లోపలే మెదడు ఎదుగుదల జరుగుతుందని, ఈ వయసు లోనే బిడ్డల్లోని లోపాలను కుటుంబ సభ్యులే ముందు గుర్తించాలని పేర్కొన్నారు. తొందరగా గుర్తించడం వలన వారి లోని లోపాలను తొందరగా సరిదిద్దుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. మూడేళ్ళ వయస్సు లోపల వారి వసస్సు కు తగ్గట్టుగా శిశువులలో అభివృద్ధి జరుగుతుందని, ఏ వయసు లో ఏమేమి మార్పులు జరుగుతాయో తల్లి దండ్రులకు లేదా కుటుంబ సభ్యులకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

పిల్లల పెంపకం కోసం కుటుంబం మరియు సంఘానికి సాధికారత చేకూర్చడం అనే అంశం పై యునిసెఫ్ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ పబ్లిక్ హెల్త్ విభాగం నుండి విచ్చేసిన వైద్యుల బృందం కలెక్టరేట్ ఆడిటోరియం లో వర్క్ షాప్ నిర్వహించింది. ఐ.సి.డి.ఎస్ నుండి సి.డి.పి.ఓ లు, సూపర్ వైజర్లు , వైద్య ఆరోగ్య, పంచాయతి రాజ్ శాఖలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

బృందం నాయకులు డా. రాజన్ శుక్ల మాట్లాడుతూ శిశువు తల్లి గర్భం లో ఉన్నప్పటి నుండే నేర్చుకోవడం జరుగుతుందని, అందువలన గర్భిణీ గా ఉన్నపుడు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని, మంచి మాటలు మాట్లాడ డం, సంతోషంగా ఉండడం, సంగీతాన్ని వినడం, మంచి ఆహారాన్ని తీసుకోవడం వంటి పనులు చేయాలని తెలిపారు. జన్మించిన అనంతరం తొలి రోజు నుండే అభివృద్ధి మొదలవుతూ దిన దినం పెరుగుతుందని, ఇందులోని మార్పుల ను తల్లి దండ్రులు, బిడ్డను సాకే ఇతర కుటుంబ సభ్యులు గుర్తించాలని అన్నారు. బిడ్డ లో ఏ వయసు లో ఎలాంటి మార్పులు వస్తాయో ముం దుగా వారికీ అవగాహన కలిగి ఉండాల న్నారు. ఈ అవగాహన కలిగించడానికి యునిసెఫ్ నుండి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఆరోగ్యం, ఆట, సంరక్షణ, సురక్షణ అనే అంశాల పై ఎక్కువ దృష్టి పెట్టి శిక్షణా కరదీపికలను రూపొందించడం జరిగిందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశ, డ్వాక్రా సంఘాల లోని మహిళలకు, స్వచ్ఛంద సంస్థలకు రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రతి పి హెచ్ సి స్థాయి లో తల్లి దండ్రులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలకు వైద్య శాఖ, ఐ.సి.డి.ఎస్.పంచాయతి రాజ్ శాఖలు సహకరించాలని కోరారు.

ఈ కార్యశాలలో శిశువుల ప్రారంభ బాల్యం అభివృద్ధి అనే అంశం పై డా. సలీనా , డా. యసస్విని, డా. కిరణ్, డా. రాజ్ కుమార్, డా. మరీనా, డా. నిరుపమ శిక్షణకు సంబంధించిన పలు అంశాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు.

**జిల్లాలో అమలవుతున్న సఖి కార్యక్రమానికి ప్రసంశలు :**

జిల్లాలో అమలు చేస్తున్న సఖి కార్యక్రమానికి యునిసెఫ్ బృందం ప్రసంశలు కురిపించింది. 150 దేశాలు పాల్గొన్న జి-20 సదస్సు లో విజయనగరం నుండి సఖి కార్యక్రమానికి చోటు దొరకడం అరుదైన సంఘటన అని పేర్కొన్నారు. అంతటి ఘనత సాధించిన జిల్లా యంత్రాంగానికి, సంబంధిత అధికారులకు అభినందనలు తెలిపారు. సఖి ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రపంచ గుర్తింపు రావడం గొప్ప విషయమని, వాటి ఫలితాలను త్వరలో అందుకుంటారని అన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. భాస్కర రావు, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంత కుమారి, డివిజనల్ పంచాయతి అధికారి మోహన్ రావు, మన్యం జిల్లా డి.ఐ.ఓ డా. జగన్ మోహన్ తదితరులు పాల్గొని తమ సలహాలను అందించారు.

# ఉక్కు నిర్వాసితులుకు రాజీవ్ గాంధీ చేసిన మేలు మరువలేనిది



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గాజువాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా 76 వార్డు నడుపూరు ఉక్కు కళాభారతి లో ఉక్కు నిర్వాసితులు , ఉక్కు నిర్వాసితుల ఐక్య సంగమంతో సమావేశం లో పాల్గొనటానికి వస్తూ నడుపూరు రాజీవ్ జంక్షన్ లో గల రాజీవ్ విగ్రహంకు పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్‌కు భారత ప్రధాన మంత్రి గా (కాంగ్రెస్)శ్రీమతి ఇందిరా గాంధీ 1971 జనవరి 20 న ఉక్కు కర్మాగారంకు శంకుస్థాపన చేశారుజ

భారత ప్రధాన మంత్రి గా (కాంగ్రెస్)శ్రీ. రాజీవ్ గాంధీ గారు ఉక్కు నిర్వాసితులకు ఒక ఏకరానికి 20 వేలు చొప్పున నష్ట పరిహారం ఇప్పించారు .

భారత ప్రధాన మంత్రిగా పి.వి నరసింహారావు (కాంగ్రెస్) వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను 3 . ఎం.టి.సామర్థ్యం తో జాతికి అంకితం చేశారు.

డా. మన్ మోహన్ సింగ్ భారత ప్రధాన మంత్రి గా (కాంగ్రెస్)వైజాగ్ స్టీలు ప్లాంట్ రెండువ విభాగం 7.2 ఎంటి సామర్థ్యంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ స్వంత నిధులు 12 వేల కోట్లు రూపాయలు తో రెండువ విభాగం ప్రారంభం.

32 మంది ప్రాణ త్యాగాలతో సాదించిన ఈ ప్లాంట్‌ను. 8 వేలు కోట్ల రూపాయ వ్యయంతో నిర్మించిన వైజాగ్ స్టీల్ ప్లాంట్, ఉక్కు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఉక్కు అధికారులు, ఎంతో నైపుణ్యంతో పనిచేసి ఈ రోజు కర్మాగారం విలువ 3 లక్షల కోట్ల గా పెంచారు.

ఇంతటి విలుగల జాతి సంపదను, కాంగ్రెస్ ప్రభుత్వ సృష్టించింది.

ఈ జాతి సంపద ను నరేంద్ర మోడి నాయకత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను అడ్డగోలుగా ఆధానికి, అంబానీకి, 30 వేలు కోట్లకు అమ్మటానికి గత రెండు ఏళ్లుగా ఉక్కు కార్మికులను ప్రవేటు పరం చేస్తామని భయభ్రాంతులకు, గురిచేస్తూ వారిని మానసికంగా మనోవేదనకు గురిచేస్తున్నది.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటు పరం కాకుండా వుండాలంటే , కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సృష్టించిన జాతి సంపదను, కాపాడగల సత్తా ఒక్క రాహుల్ గాంధీ గారికే సాధ్యం అందుకే త్వరలో రాహుల్ గాంధీ గారు వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు వస్తారని స్టీలు కార్మికు లకు బరోసా ఇస్తారని రుద్రరాజు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ P.రాకేష్ రెడ్డి, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు గొంపా గోవింద్, ఏఐసీసీ మెంబర్ వేగి వెంకటేష్ గాజువాక కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త జెర్రిపోతుల ముత్యాలు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 1 నుండి మారనున్న అనేక నిబంధనలు



మేము జూలై చివరి వారానికి చేరుకుంటున్నప్పుడు, ఆగస్టు మొదటి వారం నుండి అమలులోకి వచ్చే నియమాలలో మార్పుల కోసం ఎదురుచూపులు పెరుగుతాయి. ముఖ్యంగా నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రజల జీవితాలను నేరుగా ప్రభావితం చేసే అనేక ముఖ్యమైన మార్పులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.

పెట్రోల్, డీజిల్ మరియు ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్‌లతో సహా నిత్యావసర వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు పౌరులు సిద్ధంగా ఉండవలసిన కీలక మార్పులలో ఒకటి. ఆగస్టు 1, 2023 నుండి, ఎల్‌పిజి మరియు వాణిజ్య గ్యాస్ సిలిండర్‌ల ధరలు దేశవ్యాప్తంగా మారే అవకాశం ఉంది, ఇది గృహ బడ్జెట్‌లు మరియు రవాణా ఖర్చులపై ప్రభావం చూపుతుంది. ఈ ధరల హెచ్చుతగ్గులు ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి మరియు మార్కెట్ డైనమిక్స్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో భాగం.

బ్యాంకింగ్ రంగంలో, బ్యాంక్ ఆఫ్ బరోడా ఆగస్టు 1 నుండి సానుకూల చెల్లింపు వ్యవస్థను అమలు చేస్తుంది. ఈ చర్య ఆర్థిక ప్రక్రియలను క్రమబద్ధీకరించడం మరియు కస్టమర్‌లకు మొత్తం బ్యాంకింగ్ అనుభవాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో డబ్బు లావాదేవీల నియమాలలో మార్పులను తీసుకువచ్చే అవకాశం ఉంది.

అదనంగా, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన దాని ఫండింగ్ స్కీమ్ నియమాలకు మార్పులకు లోనవుతుంది. ఈ పథకం కింద e-KYC అవసరాలను పాటించడంలో విఫలమైన వ్యక్తులు ఇకపై ప్రయోజనాలను పొందేందుకు అర్హులు కారు. దుర్వినియోగం మరియు లీకేజీలను నిరోధించడంతోపాటు రాయితీలు మరియు ఆర్థిక సహాయం ఉద్దేశించిన గ్రహీతలకు చేరేలా చూడాలనేది ఈ సర్దుబాటు వెనుక ప్రభుత్వ ఉద్దేశం.

మరింత తీవ్రమైన విషయం ఏమిటంటే, ఆగస్టు 1 నుండి ట్రాఫిక్ నిబంధనలు కూడా కఠినంగా మారనున్నాయి. మద్యం సేవించి వాహనం నడిపితే రూ. 10,000 జరిమానా మరియు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే పదే పదే నేరం చేస్తే రూ. 15,000 జరిమానాతో పాటు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తారు. ఈ కఠినమైన చర్యలు రహదారి

# భారత రాష్ట్రపతి పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది



**విజయవాడ, (పీఐబీ):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి (జూలై 25, 2023) ఒక సంవత్సరం పూర్తి చేసుకున్నారు.

గడిచిన ఏడాది కాలంలో టెక్నాలజీ ద్వారా రాష్ట్రపతి భవన్ ఎక్కువ మంది వ్యక్తులతో కనెక్ట్ కాగలిగిందని రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. సాంకేతికత మరియు అవిష్కరణలను ఉపయోగించడం ద్వారా వ్యవస్థను మరింత పారదర్శకంగా మరియు ప్రభావవంతంగా మార్చడానికి రాష్ట్రపతి భవన్ అధికారులు నిరంతరం కృషి చేస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

రాష్ట్రపతిగా ఆమె ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ముర్ము అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వాటిలో ఈ కింది కార్యక్రమాలు కూడా ఉన్నాయి:

రాష్ట్రపతి ఎస్టేట్‌లో ఉన్న శివాలయం పునరాభివృద్ధికి శంకుస్థాపన చేశారు.

ప్రెసిడెంట్ ఎస్టేట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయ క్రీడా మైదానంలో క్రికెట్ పెవిలియన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఇంటెల్ ఇండియా సహకారంతో రాష్ట్రపతి భవన్ అభివృద్ధి చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ గ్యాలరీ నవచారకు ప్రారంభోత్సవం. ఈ గ్యాలరీ విద్యార్థులు మరియు ఏఐ కోచ్‌లచే రూపొందించబడిన ఆవిష్కరణలు మరియు స్వదేశీ ఏఐ పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. అలాగే ఇది ఆరు ఇంటరాక్టివ్ ఎగ్జిబిట్‌లను కలిగి ఉంది. రాష్ట్రపతి భవన్ గొప్పతనం గురించి వివరాలను ఇవి అందిస్తాయి మరియు ఏఐ నైపుణ్యాలను ప్రజాస్వామ్యం చేయడంలో స్ఫూర్తిని నింపుతాయి.

రాష్ట్రపతి భవన్ వస్త్ర సేకరణ సూత్ర కళా దర్పణ్‌కు ప్రారంభోత్సవం. ఈ గ్యాలరీ రాష్ట్రపతి భవన్ యొక్క విశిష్ట వారసత్వాన్ని డాక్యుమెంట్ చేసే పురాతన వస్త్రాల యొక్క విశేషమైన సేకరణను ప్రదర్శిస్తుంది. రాష్ట్రపతి భవన్ అనేది జర్దోజి మరియు బంగారు-ఎంబ్రాయిడరీ వెల్వెట్‌ల నుండి దాని తివాచీలు, బెడ్ మరియు టేబుల్ కవరింగ్‌లు, చక్కటి మస్లిన్ మరియు సిల్క్ డ్రేప్‌ల వరకు విభిన్న వస్త్ర సంప్రదాయాల భాండాగారం. ప్రతి కళాఖండం కళాత్మక ప్రకాశాన్ని మాత్రమే కాకుండా ఈ ఐకానిక్ భవనం యొక్క శాశ్వత వారసత్వానికి సంబంధించిన విలువైన పత్రంగా కూడా పనిచేస్తుంది.

జంజాతీయ దర్పణ్‌కు ప్రారంభోత్సవం- వివిధ గిరిజన వర్గాల ఉమ్మడి సాంస్కృతిక లక్షణాలను ప్రదర్శించ డానికి ఏర్పాటు చేయబడిన గ్యాలరీ. ఈ గ్యాలరీ యొక్క లక్ష్యం గొప్ప కళ, సంస్కృతి మరియు ఈ దేశాన్ని నిర్మించడంలో గిరిజన సంఘాల సహకారం. ఈ గ్యాలరీలో గుర్తింపునకు నోచుకోని గిరిజన స్వాతంత్ర్య సమర యోధులు, హల్మా, డోక్రా కళ, సంగీత వాయిద్యాలు, గుంజల గోండి లిపి, వ్యవసాయ మరియు గృహోపకరణా లు, వెదురు బుట్టలు, వస్త్రాలు, పెయిం టింగ్‌లు, గొండివెల్ మరియు మడ్ ఆర్ట్స్ వంటి పెయింటింగ్‌లు వంటి సాంప్రదాయ సహజ వనరుల నిర్వహణ పద్ధతులు ఉన్నాయి. పచ్చబొట్లు వర్ణించే ఛాయాచిత్రాలు, డియోరమా పర్యా వరణ నేపథ్యం మరియు రాజదం డాలను వర్ణిస్తుంది. ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ (ఐజిఎన్‌సిఏ) సహకారంతో రాష్ట్రపతి భవన్ ఈ గ్యాలరీని ఏర్పాటు చేసింది.

రాష్ట్రపతి కార్యదర్శి రాజేష్ వర్మ, ఎన్ఐసి డైరెక్టర్ జనరల్ రాజేష్ గేరా మరియు రాష్ట్రపతి భవన్ మరియు ఎన్ఐసి నుండి ఇతర అధికారుల సమక్షంలో భారత రాష్ట్రపతి మరియు రాష్ట్రపతి భవన్ యొక్క పునఃఅభివృద్ధి చేసిన వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఆమె గత ఒక సంవత్సరం ప్రెసిడెన్సీకి సంబంధించి సంగ్రహావలోకనాలను ఇ-బుక్ రూపంలో విడుదల చేశారు.

ప్రెసిడెంట్స్ ఎస్టేట్ ఆయుష్ వెల్‌నెస్ సెంటర్‌పై రూపొందించిన 'ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, సంప్రదాయాలను స్వీకరించడం' పేరుతో పుస్తకం మొదటి కాపీని అందుకున్నారు.

వెబ్‌సైట్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్రపతి కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రపతి భవన్ గత ఏడాది కాలంలో ప్రజల కోసం రాష్ట్రపతి నివాస్, మషోబ్రా మరియు రాష్ట్రపతి నిలయాన్ని ప్రజల కోసం ప్రారంభించిందని అలాగే అమృత్ ఉద్యాన్ ప్రారంభ వ్యవధిని పెంచడం మరియు సందర్శకుల స్లాట్‌ల సంఖ్యను పెంచడం వంటి అనేక పౌర కేంద్రీకృత కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ప్రెసిడెంట్స్ ఎస్టేట్‌లో మొత్తం పని మరియు జీవన వాతావరణాన్ని మెరుగుపరచడానికి మరియు వెలుపలి ఆలోచనలను పెంచడానికి చింతన్ శివిర్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలలో ఆమె మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహానికి రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థి దశలోనే ఆధునిక నైపుణ్యతను పెంపొందించుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక డైట్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రివిట్ ఆర్కిటెక్చర్ వర్క్ షాప్ జూలై 24 న ఏపీ ఎస్ ఎస్ డి సి డైట్ కళాశాల వ్యాప్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు మాట్లాడుతూ ఆధునిక నైపుణ్యతను పెంపొందించుకోవాలని,భవిష్యత్తులో మరిన్ని వర్క్ షాప్ లను నిర్వహిస్తామని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఎన్ రాము మాట్లాడుతూ ప్రస్తుతం ఇండస్ట్రీలో ఉన్న అవకాశాల గురించి వివరిస్తూ ప్రతి సివిల్ ఇంజనీర్ ఆచరణాత్మక విద్యను అభ్యసించాలని, తక్కువ రోజుల్లోనే ఎక్కువ నేర్చుకో వాలని విద్యార్థులకు అర్థమ య్యేలా వివరించారు. ప్రస్తుతం సివిల్ ఇంజనీ రింగ్ విద్యార్థులకు రివిట్ ఆర్కిటెక్చర్ పైన ఎన్నో అవకాశాలు ఉన్నాయని డైట్ ఐ ఈ ఐ కన్వీనర్ వై హేమంత్ కుమార్ తెలిపారు. ఏపీ ఎస్ ఎస్ డి సి ట్రైనర్ దాలి నాయుడు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ని అందరూ వినియోగిం చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఏటికొప్పాక బొమ్మలకు అంతర్జాతీయ స్థాయి మార్కెట్ సౌలభ్యాలు కలిగించాలని అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి వెంకట సత్యవతి కోరారు. జీరో ఓవర్ లో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఏటికొప్పాక బొమ్మల ప్రాధాన్యత గురించి సంబంధించి వివరించారు. పిల్లల అభిజ్ఞా, సమగ్ర అభివృద్ధిలో బొమ్మలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సింధు నాగరికత కాలం నుండి బొమ్మలు కూడా భారతీయ సంస్కృతిలో భాగమయ్యాయని, భారతదేశంలోని బొమ్మల మార్కెట్ ప్రధానంగా దిగుమతి చేసుకున్న ఉత్పత్తులచే ఆధిపత్యం చెలాయిస్తుందని వెల్లడించారు. కానీ భారతీయ బొమ్మల పరిశ్రమ పెద్ద పురోగతి సాధించిందన్నారు. 2022-2028లో 12% సమ్మేళనం వార్షిక వృద్ధి రేటును సాధించగలదని అంచనాను చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని కొండపల్లి మరియు ఏటికొపాక గ్రామాలలోని బొమ్మలు భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని గుర్తు చేశారు. ఈ గ్రామాల్లో ఉపాధిని సృష్టించడంలో మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో బొమ్మల తయారీ సామర్థ్యాన్ని చూపుతాయన్నారు. అందుకు పరిశ్రమ అంతర్జాతీయ మార్కెట్లలో పోటీపడే సామర్థ్యాన్ని కలిగి ఉండాలన్నారు. కానీ కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. తయారీ యూనిట్లు చాలా అసంఘటిత రంగంలో ఉన్నాయి మరియు చెల్లాచెదురుగా ఉన్నాయనీ తెలిపారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న మౌలిక సదుపాయాలు మరియు సాంకేతికత సరిపోలేదన్నారు. ఉత్పత్తుల నాణ్యత ఎక్కువగా అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ పడలేకపోతుందన్నారు. ప్రపంచ మార్కెట్ వాటాలో పరిశ్రమ కేవలం 0.5% మాత్రమే కలిగి ఉండటం ద్వారా ఇది హైలైట్ చేయబడిందన్నారు. పెట్టుబడిని పెంచడం, అవసరమైన మౌలిక సదుపాయాలను నిర్మించడం, బొమ్మల పరిశ్రమను ఆధునీకరించాలని వాణిజ్య శాఖను కోరారు.

# రాజమండ్రి రైల్వే-రోడ్ బ్రిడ్జిపై ఆ వాహనాలు నిషేధం



**రాజమండ్రి:** ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన రాజమండ్రి-కొవ్వూరు రోడ్ కం రైల్ బ్రిడ్జి డామేజ్ అయ్యింది. ఈ బ్రిడ్జిపై లారీలు, బస్సుల రాకపోకలను శాశ్వతంగా నిలిపి వేశారు. బ్రిడ్జి డెక్ జాయింట్‌లు ఉన్న ప్రాంతం దెబ్బతింటున్న దృష్ట్యా , ట్రాఫిక్ రద్దీ, వంతెన భద్రత దృష్ట్యా ఆర్ అండ్ బి అధికారులు చేసిన సూచనలు మేరకు లారీ లు, బస్సులను నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజమండ్రి - కొవ్వూరులను అనుసంధానం చేస్తూ అందుబాటులో ఉన్న రోడ్ కం రైల్ వంతెన పై లారీలు, బస్సుల ట్రాఫిక్ ను నిలిపి వేశారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డా కె మాధవీలత ఉత్తర్వులు మేరకు ఈ నిషేధజ్ఞలు ఆదివారం సాయంత్రం నుండి అమలులోకి వచ్చాయి. ఆసియా ఖండంలోనే అతిపెద్ద రోడ్ కం రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన తరువాత 1974 నుంచి వాహనాల రాకపోకలు సాగించడానికి అనుమతించడం జరిగింది. మూడున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జి జీవిత కాలం 65 ఏళ్లుగా నిర్ణయించారు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చి 49 సంవత్సరాలు పూర్తి అవుతున్నది. అయితే రోజురోజుకు విపరీతమైన ట్రాఫిక్ పెరుగుతున్న వర్తమాన సంఘటనలు నేపథ్యంలో, ఈ వంతెనపై భారీ లోడుతో కూడిన వాహనాలు నడపడం వల్ల, డెక్ జాయింట్‌లపై ఉన్న ప్రాంతాల్లో దెబ్బతింటున్న దృష్ట్యా , ట్రాఫిక్ రద్దీ వంతెన భద్రత దృష్ట్యా ఆర్ అండ్ బి అధికారులు చేసిన సూచనలు మేరకు లారీ లు, బస్సులకు ఈ వంతెన మార్గం ద్వారా తిరగటాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ వంతెన మనుగడ, మరిన్ని సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధానంలో భాగంగా టూ వీలర్స్, మూడు చక్రాల వాహనాలు, కార్లు తిరిగేందుకు ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం జరిగింది. ఈ బ్రిడ్జి మీదుగా 10.2 టన్నుల బరువు మించి ఉన్న వాహనాలు తిరిగితే వంతెన దెబ్బ తినే అవకాశం ఉందని 2007,2011 లో నిపుణుల కమిటీ నివేదిక ఇవ్వడం జరిగింది. ఈ దృష్ట్యా ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. అనుమతించిన వాహనాలు వంతెన మీద తిరిగేలా మధ్యలో పోల్స్ ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు.

తూర్పు గోదావరి జిల్లా కి చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, , జిల్లా రవాణా అధికారి, జిల్లా ప్రజా రవాణా అధికారి (ఆర్టీసీ) వారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొవ్వూరు-రాజమండ్రి మీదుగా ప్రయాణం చేసే భారీ వాహన దారులు , బస్సులు జాతీయ రహదారి మీద ఉన్న నాలుగు లైనుల వంతెన గామన్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవలసి ఉంటుంది. అయితే ఆకస్మికంగా బస్సుల రాకపోకలు నిలిపి వేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చుట్టు తిరిగి బస్సులో వెళ్లవలసి రావడంతో దూరభారంతోపాటు ఎన్నో వ్యయప్రయాసలు పడాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు.

# మినీ క్లస్టర్ల ఏర్పాటు ద్వారా నేతన్నకు చేయూత: తమ్మినేని సీతారాం



**ఆముదాలవలస:** మినీ ఖాదీ క్లస్టర్ ఏర్పాటు ద్వారా నేతన్నకు ఆధునిక పద్ధతుల్లో వస్త్రాలు నేత అందుబాటులో కి వస్తుందని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం మండలం

అక్కులపేట క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా శ్రీ సీతరామ స్వామి చేనేత సహాకార సంఘం,కామన్ పెసిలిటి సెంటర్,అక్కులపేటలో మొదటి విడతలో మంజూరైన రూ 73 లక్షల విలువ గల చేనేత మగ్గములు, ఇతర చేనేత పరికరముల పంపిణీ కార్యక్రమంలో సభాపతి తమ్మినేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ.ఈ క్లస్టర్ యూనిట్ కు సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. ఇక్కడ నేతన్న నేసిన ఖాది వస్త్రాలు నాణ్యతతో కూడిన మన్నిక కలిగి ఉంటూ వినియోగదారుల అభిమానాన్ని చూరగొందన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించిందన్నారు. ముఖ్యంగా ప్రాచీన కాలం నుండి వృత్తులపై ఆధారపడే కులాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. వృత్తులు అంతరించకుండా ఉండేందుకు,వాటిని ప్రోత్సహించేలా ప్రభుత్వం పలు అన్వేషణ చర్యలకు సిద్ధమైందన్నారు.రైతు నాగలి పట్టిన తర్వాత నాగరికత అభివృద్ధి బాట పడితే, చేనేత వస్త్రాలు అభివృద్ధితో భారతీయ సంస్కృతి కొత్త బాటలు పట్టిందన్నారు.చేనేత వస్త్ర పరిశ్రమకు శ్రీకాకుళం జిల్లా పుట్టినిల్లు వంటిది అన్నారు.పొందూరు ఖాదీ వస్త్ర పరిశ్రమకు ప్రత్యేకత ఉందన్నారు.దేశ విదేశాల్లోనూ వస్త్ర మార్కెట్లో పొందూరు ఖాదీ కు ప్రముఖ స్థానం ఉందన్నారు. త్వరలో పొందూరు ఖాదీకు పేటెంట్ హక్కులు రానున్నాయని తెలిపారు. ఆముదాలవలస నియోజకవర్గంలో మినీ ఖాదీ క్లస్టర్ లను అవసరమయ్యే చోట ఏర్పాటు చేయుటకు చేనేత,జౌళి శాఖ ప్రతిపాదనలు చేయగా, అవి మంజూరయ్యాయి అన్నారు.చేనేత కార్మికులుకు న్యాయం జరిగేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు.ఒక్కో మినీ క్లస్టర్ కు రెండు కోట్ల రూపాయలు పెట్టుబడి అవసరం కాగా,కేంద్ర ప్రభుత్వం 90 శాతం సహాయం అందించగా, లబ్ధిదారులు పది శాతం మాత్రమే వాటాగా పెట్టాల్సి ఉంటుందన్నారు., మినీ క్లస్టర్ ప్రాజెక్టు వలన చేనేత కార్మికులకు చేనేత(వీవింగ్), డయింగ్ /డిజైనింగ్, ఐటి/ మేనేజీరియల్ రంగాల్లో పూర్తి స్థాయిలో శిక్షణ లభించనుందన్నారు.. శిక్షణా కాలంలో రోజుకు 300 రూపాయలు స్టైపెండ్ కూడా అందించనున్నారు. "సమర్థ" పథకం క్రింద నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం జరుగనుందన్నారు.దీనివలన మగ్గాలు,ఆధునిక పరికరాలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తాయన్నారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్త్రాల వివరాలు,తదితర సమాచారం తెలుసుకునే వీలు ఉంటుందన్నారు.. ఆధునిక డిజైన్లను ఆవిష్కరించేందుకు డిజైన్ డెవలప్మెంట్ అధికారిని నియామకం ఉపయోగ పడనుందన్నారు.వీటన్నిటితో వేతనాలు పెరుగుదల వచ్చి ఆర్థికంగా,సామాజికంగా చేనేతకారులకు ఉపయుక్త కరంగా నిలుస్తుంది అన్నారు.ఎగ్జిబిషన్ లలో పాల్గొనే అవకాశాలు పెరుగుతూనే,సమగ్రమైన అభివృద్ధికి సహకారం అందే అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ధర్మారావు,ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్ మూర్తి, డి సి సి బి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు,సచివాలయం కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు,కూటికుప్పల సన్యాసి రావు,దన్నాన సత్యనారాయణ, స్థానిక నాయకులు గరుగుబెల్లి ప్రభాకరరావు,తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొట్టి అంబులెన్స్ బోల్తా

## డ్రైవర్ మృతి



వనస్థలిపురం: ఆస్పత్రిలో చికిత్స పొందిన రోగిని అతడి ఇంటి వద్ద వదిలిపెట్టి తిరిగి వస్తుండగా అంబులెన్స్ రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అంబులెన్స్ డ్రైవర్ మహేశ్ (35) మృతిచెందాడు. నగరంలోని బీఎన్‌రెడ్డి నగర్ చౌరస్తాలో మంగళవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

వనస్థలిపురం సీఐ జలేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన రోగిని అంబులెన్స్‌లో ఇబ్రహీంపట్నంలోని ఆయన ఇంటికి తీసుకెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా సాగర్ రహదారిపై బీఎన్ రెడ్డి చౌరస్తా వద్ద డివైడర్‌ను అంబులెన్స్ ఢీకొట్టింది. అతివేగంతో ఢీకొట్టడంతో వాహనం బోల్తాపడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో డ్రైవర్ అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అయితే అదే సమయంలో అంబులెన్స్‌లో ఉన్న ఆక్సిజన్ సిలిండర్ పేలింది. దీంతో అంబులెన్స్ ధ్వంసమైంది. ఈ క్రమంలో డ్రైవర్ మృతిచెందడంతో మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఘటన జరిగిన సమయంలో రోడ్డుపై ఇతర వాహనాలేవీ లేకపోవడంతో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఈరోజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను శ్రీ కె కె రాజు గారికి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 06-8-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,

హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,

బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ

నగరాలలో పనిచేస్తున్న సుమారు

500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమోనీ

9393949345, 8074541283

Compli


# నకిలీ వార్తలను ఎదుర్కొనేందుకు చట్టబద్ధమైన సంస్థాగత యంత్రాంగాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నకిలీ వార్తలను నిర్మూలించడానికి ప్రభుత్వం సంస్థలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయా అని పార్లమెంట్ సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి సమాచారం ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాగూర్ ను ప్రశ్నించారు. ఈ అంశానికి సంబంధించి వివరాలను ఆమె కోరారు. అలాగే సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్‌లతో సహకరించాలని , సోషల్ మీడియా నిర్వహణను పర్యవేక్షించడానికి ఒక నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు మంత్రిఅనురాగ్ సింగ్ ఠాకూర్ దీనికి బదులిచ్చారు. నకిలీ వార్తలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం చట్టబద్ధమైన సంస్థాగత యంత్రాంగాలను కలిగి ఉందన్నారు. నవంబర్, 2019లో సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో క్రింద ఫాక్ట్ చెక్ యూనిట్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన నకిలీ వార్తలను స్వయంచాలకంగా లేదా పౌర మీడియా ద్వారా మెయిల్ ద్వారా లేదా పౌరుల ద్వారా పంపబడుతుందని వెల్లడించారు. భారత ప్రభుత్వం యొక్క విధానాలు, పథకాలు, మార్గదర్శకాలు, కార్యక్రమాలు మొదలైన వాటికి సంబంధించిన సరైన , నవీకరించబడిన సమాచారంతో యూనిట్ సంబంధిత ప్రశ్నలకు ప్రతిస్పందిస్తుందన్నారు.

ప్రింట్ మీడియా కోసం, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పి సి ఐ), ప్రెస్ కౌన్సిల్ చట్టం, 1978 ప్రకారం ఏర్పాటైన చట్టబద్ధమైన స్వయంప్రతిపత్తి సంస్థ. మీడియాకు కట్టుబడి ఉండటానికి "జర్నలిస్టిక్ ప్రవర్తనా నియమాలు" రూపొందించబడిందన్నారు. ఈ నిబంధనలు ఖచ్చితత్వం మరియు సరసత, ముందస్తు ప్రచురణల ధృవీకరణ, ఊహాగానాలు, ఊహాగానాలు. వ్యాఖ్య మరియు వాస్తవాల మధ్య వ్యత్యాసం, సంచలనాత్మక, రెచ్చగొట్టే శీర్షికలను నివారించడం చేస్తాయన్నారు.

నిబంధనలను ఉల్లంఘిస్తే, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చట్టంలోని సెక్షన్ 14లోని నిబంధనల ప్రకారం. విచారణ జరిపిన తర్వాత, వార్తాపత్రిక, వార్తా సంస్థ, ఎడిటర్ లేదా జర్నలిస్టును హెచ్చరించడం జరుగుతుందన్నారు. హెచ్చరించడం లేదా ఖండించడం లేదా ఎడిటర్ లేదా జర్నలిస్టుల ప్రవర్తనను నిరాకరించవచ్చన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా కోసం, అన్ని టీవీ ఛానెల్‌లు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్‌ల (నియంత్రణ) చట్టం, 1995 ప్రకారం ప్రోగ్రామ్ కోడ్‌కు కట్టుబడి ఉండాలన్నారు. వాటి ద్వారా ప్రసారం చేయబడిన ప్రోగ్రామ్‌లలో అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించే, ఉద్దేశపూర్వకమైన, తప్పుడు మరియు సూచనాత్మకమైన అపోహలు మరియు అర్ధ-సత్యాలు ఉండకూడదన్నారు.

డిజిటల్ మీడియా కోసం, ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్, 2021ని ఐటి చట్టం, 2000 కింద ఫిబ్రవరి 25, 2021న నోటిఫై చేసిందన్నారు. ఇది మధ్యవర్తులు, ప్రస్తుత వార్తల మధ్యవర్తుల ద్వారా పబ్లిష్ చేయబడే ప్రకటనల కోడ్ మరియు సోషల్ మీడియా కోడ్‌లతో సహా, మధ్యవర్తులు తగిన శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుందన్నారు. డిజిటల్ మీడియా మరియు ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లలో ఈ నియమాలు నైతిక నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించడానికి మూడు అంచెల ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కూడా అందిస్తాయన్నారు.

# విద్యుత్ షాక్‌తో పెయింటర్ మృతి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలిపెయింటర్ పాపయ్య (45) అనే వ్యక్తి మృతి, శ్రీనగర్ నగర్ లో అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుండగా కింద ఉన్న విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు.గాజువాకపోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది.

గాజువాక పోలీస్ శాఖ వారు సంఘటన స్థలానికి వెళ్లి, కేసు నమోదు చేసి దర్యాప్తు ఇస్తున్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385.